


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

బుధవారం | 25 ఫిబ్రవరి 2026

పేజీలు 8




# పులివెందుల చేరుకున్న వైయస్ జగన్

### -ప్రజా దర్బార్‌లో ప్రజా సమస్యల విన్న ప్రతిపక్ష నేత

**పులివెందుల మేజర్ న్యూస్:**రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం సాయంత్రం పులివెందుల పట్టణంలోని భాకరాపురం వైఎస్ఆర్సిపి క్యాంప్ ఆఫీస్ కు చేరుకున్నారు బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో పులివెందులలోని హెలిప్యాడ్ చేరుకున్నారు అక్కడ నుంచి నేరుగా తన క్యాంపు కార్యాలయానికి చేరుకొని అనంతరం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండురోజులు పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం భాకరాపురంలోని జగన్ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఎందరో ప్రజలు ఆయన కలిసేందుకు పులివెందుల కడప అనంతపురం జిల్లాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చారు. ప్రజా దర్బార్లో ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా సమస్యలను విని ఆయన వినతులు స్వీకరించారు ప్రజా సమస్యలు విని ప్రజల నుండి వినతులు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మిగతా 2లో

# అతి(ఉత్తి)"పెత్తనం"




### -ఇంట గెలిచాలేని వారికి రచ్చ పెత్తనమెలా?

### -పక్కింటి పరమాన్నమే రుచిగా కనిపిస్తుందా?

### -పెత్తనం ఎక్కువ అయితే పార్టీ కే చేటు,,




### టీడీపీలో అతి పెత్తనాలపై విమర్శలు

ఎవరైనా ఇంట గెలిచి రచ్చ గెలవాలని అనుకుంటారు. అయితే తెలుగుదేశం పార్టీలో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొని ఉంది. ఎంత గెలిచే పరిస్థితి లేని వారు రచ్చ గెలుస్తామంటూ ఇతర నియోజకవర్గాలలో అతి(ఉత్తి) పెత్తనం చేస్తూ ఎక్కువగా జోక్యం చేసుకుంటూ ఆయా నియోజకవర్గాలలో కొత్త తలనొప్పులు తీసుకొస్తున్నారు. ముఖ్యంగా కడప, అన్నమయ్య జిల్లాలలో ఇతర నియోజకవర్గాలలో బయట వ్యక్తుల పెత్తనం ఎక్కువ కావడంతో స్థానికంగా ఉన్న నాయకులు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొని ఉంది. ఇంకొందరైతే ఏకంగా తమకు సంబంధం లేని నియోజకవర్గాలలో వేలు పెడుతూ ఊపేకుహ వ్యవహారాలు సునకానందం పొందుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 2లో

# మాదకద్రవ్యాలపై అప్రమత్తం

### -ప్రధానోపాధ్యాయులు గురు భాస్కర్ రెడ్డి రెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాలపై యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాన ఉపాధ్యాయులు గురుభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మాదకద్రవ్యాలపై యువతకు, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తుకు బానిసైతే యువత జీవితాలు మిగతా 2లో






### నిత్య పూజయ్య ఆశీస్సులు

# అందరిపై ఉండాలి

### -చమర్తికి ఘన సత్కారం

### -బ్రహ్మోత్సవాల విజయవంతానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### -ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్

**రాజంపేట, మేజర్ న్యూస్:** నిత్య పూజ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, శివరాత్రి సందర్భంగా నిత్య పూజ స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతంచేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, ముఖ్యం గా ఆలయ కమిటీకి, అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు తెలియజేశారు. మంగళవారం ఆయనను నిత్య పూజ స్వామి ఆలయ చైర్మన్, మరియు శాఖ అధికారులు బ్రహ్మోత్సవాల నిర్వహణకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంక మల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 15 న జరిగిన కార్యక్రమానికి రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజును ఆలయ మర్యాదలతో ఘనంగా మిగతా 2లో



# ఒంటిమిట్టలో విద్యుత్ శాఖ జనం బాట

### -విద్యుత్ శాఖ డైరెక్టర్ కే గురవయ్య

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఒంటిమిట్ట ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి పరిస్థితులను స్వయంగా తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి సర్కిల్ విద్యుత్‌శాఖ డైరెక్టర్ కే గురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 'జనం బాట' కార్యక్రమం కడప జిల్లా ఒంటిమిట్ట లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఈ నాయక్, డీఈ సుబ్రహ్మణ్యం, మిగతా 2లో

# సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే మాధవి

**కడప రూరల్ మేజర్ న్యూస్:** కడప నగర అభివృద్ధిలో భాగంగా 48వ డివిజన్ రామచంద్రపురంలోని రాఘవేంద్ర టౌన్‌షిప్‌లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం, ఈ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టడం జరిగింది. మిగతా 2లో



# జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన శ్రీ నలంద హై స్కూల్ విద్యార్థులు



**సిద్ధవటం, మేజర్ న్యూస్:** అపెక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐఐటి నీట్ ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలలో ర్యాంకులు సాధించారని, వీరికి హైదరాబాదులోని భారతీయ విద్యాభవన్‌లో అవార్డులు అందజేశారని పాఠశాల అడ్మినిస్టటివ్ ఆఫీసర్ వెంకటేష్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జనవరి 24వ తేదీన జరిగిన జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో శ్రీ నలంద ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయం సాధించారన్నారు. వీరిలో రెండవ తరగతికి చెందిన యగ్నేశ్వర్ రెడ్డి జాతీయస్థాయిలో మూడవ ర్యాంకు, అలాగే నాలుగో తరగతికి చెందిన ఎన్.వి కీర్తి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానాన్ని అంతే కాకుండా మూడవ తరగతి నుండి బి సాన్విక శ్రీ, ఆరవ తరగతి నుండి పి ప్రవీణ ఎనిమిదవ తరగతి నుండి పి పద్మజల్లు జోనల్ స్థాయి ర్యాంకులు సాధించారని తెలియజేశారు. ఈ అవార్డులు సాధించిన ఐదు మంది విద్యార్థులకు హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్ లో అపెక్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాక్స్ అండ్ సైన్స్ వారు నిర్వహించిన అవార్డుల ప్రధాన ఉత్సవంలో స్పెషల్ గెస్ట్ స్టోరీ టెల్లర్ ఆటిట్యూడ్ ట్రైనింగ్ శ్రీకృష్ణ చైతన్య రెడ్డి గారు మరియు గెస్ట్ ఆఫ్ ఆనర్ మోటివేషనల్ స్పీకర్ శతక రచయిత అయిన శ్రీ కడియాల ప్రభాకర్ రావు గార్ల చేతుల మీదుగా అవార్డులు అందజేశారని పాఠశాల కరస్పాండెంట్స్ బాలు గారి వెంకటసుబ్బయ్య చెప్పారు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన పని వారిచే అవార్డులు పొందినందుకు వీరికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఇంతటి ఘన విజయం సాధించేందుకు ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల నిరంతర శ్రమ ఫలితమే ఈ విజయానికి కారణమన్నారు ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే మాధవి

(మొదటి పేజీ తరువాయి) నగరంలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ చిట్టా శివారెడ్డి, బూత్ ఇంచార్జ్ సుబ్బరాయుడు, బూత్ కో-ఇంచార్జ్ సుధాకర్, మాజీ సర్పంచ్ వెంకటేష్, సత్యనారాయణ స్వామి, రాఘవేంద్ర టౌన్‌షిప్ కమిటీ సభ్యులు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో విద్యుత్ శాఖ జనం బాట

(మొదటి పేజీ తరువాయి)ఏఈ జయ కేశవరెడ్డి మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించిన అధికారులు విద్యుత్ సరఫరా పరిస్థితులను పరిశీలించారు. 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా అధికారులు గ్రామంలో తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడారు. విద్యుత్ సరఫరా ఎలా ఉంది. వోల్టేజ్ సమస్యలు ఉన్నాయా, తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతోందా వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు, గృహ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వినిపించగా అధికారులు వాటిని నోట్స్ తీసుకున్నారు. అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకుంటామని, మిగిలిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలతో నేరుగా మాట్లాడడం ద్వారా వాస్తవ పరిస్థితులు తెలిసి సమస్యలను త్వరగా పరిష్కరించగలమని అధికారులు పేర్కొన్నారు. గ్రామంలోని బురుజు సమీపంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను అధికారులు మరియు సిబ్బంది కలిసి తొలగించారు. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ చెట్లు, మొక్కలు పెరిగితే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడమే కాకుండా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉ ందని తెలిపారు. అందువల్ల ముందస్తు జాగ్రత్తగా ఇలాంటి మొక్కలను తొలగించడం అవసరమని చెప్పారు. గ్రామాల్లో విద్యుత్ సదుపాయాలు సురక్షితంగా ఉండేందుకు విద్యుత్ శాఖ తరచుగా తనిఖీలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కే గురవయ్య గ్రామస్తులకు సౌరశక్తి వినియోగం ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుతం విద్యుత్ అవసరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ శక్తి వనరులను వినియోగించడం ఎంతో అవసరమని చెప్పారు. ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా అదనపు విద్యుత్ను గ్రిడ్కు అందించే అవకాశమూ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. 'జనం బాట' కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వల్ల త్వరగా పరిష్కారం చూపించగలమని పేర్కొన్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, ఇతర సదుపాయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. గ్రామస్తులు కూడా విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటిస్తూ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం పట్ల గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# నిత్య పూజయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)సత్కరించి స్వామివారు తీర్థ ప్రసాదాలు అందించామని తెలిపారు. ఇంచార్జ్ ఆలయ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి సమస్య లేకుండా అధికారులతో సమన్వయపరచుకుంటూ ముందుకు వెళ్ళామని, గత ఏడాది కంటే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకున్నారని ఎక్కడ కూడా ఎటువంటి సమస్య లేకుండా పటిష్టమైన బందోబస్తు అధికారుల పర్యవేక్షణ రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు సహాయ కార్యక్రమాలతో ఉత్సవాలు వైభవంగా జరిగాయని తెలిపారు. సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు మాట్లాడుతూ ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ గతంలో కూడా పాలకవర్గ చైర్మన్గా సేవలు అందించిన వ్యక్తి అని అనుభవం గల వ్యక్తి మరోసారి స్వామి సేవకు చైర్మన్గా నియమితులు



కావడం భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, ఆలయ ఇన్చార్జి ఈవో, శ్రీధర్ ఎండోమెంట్ సిబ్బంది చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)నాశనం అవుతాయని తెలిపారు. యువత భవిష్యత్తుని అంధకారం చేసుకోకుండా మంచి ప్రవర్తనతో నడవాలన్నారు. యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మాదవ ద్రవ్యాల వాడకంతో మానసిక, శారీరక అనారోగ్య సమస్యలు తలెత్తి ప్రాణహాని కూడా జరిగే అవకాశముందన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొల్లమందల రమణ, గిద్దలూరు రమణ, పీ డీలు చంద్రకాంత్, బాలాజీ, డ్రాయింగ్ మాస్టర్ పరదేశి ఓబన్న లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పులివెందుల చేరుకున్న వైయస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు చంద్రబాబు 2024 ముందు ఎన్నికలలో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు కూడా చంద్రబాబు పాలనను గమనిస్తూనే ఉన్నారన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ అన్నారు అది కొందరికి పరిమితమైందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తామన్నారు కానీ ఒకరి కూడా పింఛన్ అందించకుండా ఎస్సీ ఎస్టీ బీసీలను మోసం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలందరూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉంటేనే బాగా ఉంటుందని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జగన్ను కలిసేందుకు తరలివచ్చారు

# అతి(ఉత్తి)"పెత్తనం"

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఉత్కలంగా కార్యకర్తలు నాయకులు ఉన్న పార్టీ. అలాగే నాయకులు అధిష్టానం చెప్పిన డైరెక్షన్లోనే నడుచుకోవాలి. అయితే ఇటీవల కడప, అన్నమయ్య జిల్లాలలో కొందరు నాయకుల అతి పేత్తనాలు ఎక్కువ అవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలలో ఇబ్బందులు లేకపోయినా ఇన్చార్జులు ఉన్న నియోజకవర్గాల్లో మాత్రం బయట నియోజకవర్గంతో ఒకరు ఎస్ అంటే మరొకరు నో అంటూ, ఒక టిడిపికి మద్దతు ఇస్తుంటే, బయట ఉండే నాయకులు వైసీపీకి లోపాయి కారుగా మద్దతు ఇవ్వడంతో రోజురోజుకీ టిడిపి పరిస్థితి దిగజారేలా కనిపిస్తుంది. ఎందుకంటే ఎమ్మెల్యేలు గానీ నియోజకవర్గ ఇన్చార్జిలు కానీ ఆయా నియోజకవర్గాలలో తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు పనులు చేయడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకోవాలి. అయితే తెలుగుదేశం కార్యకర్తలకు కష్టం వస్తే ఆదుకునేందుకు స్థానికంగా ఉన్న నాయకులు ముందుకు వస్తుంటే బయట నుంచి పెత్తనం చేసే నాయకులు తెలుగుదేశం కార్యకర్తల పై దాడులు చేసే వారికి మద్దతు పలుకుతుండడంతో రోజురోజుకి పరిస్థితి దిగజారుతుందనీ పలువురు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అతిపెత్తనం ఇచ్చింది ఎవరు?**

వారికి అప్పగించిన పనుల కంటే ఆదాయమే పరమావధిగా, బంధుత్వమే రక్షణగా, లోపాయి కారు ఒప్పందాలే ప్రధాన ధ్యేయంగా కొందరు నాయకులు పనిచేస్తున్నారని వారు వ్యవహరిస్తున్న తీరే అర్థమవుతుంది. అసలు ఆయా నియోజకవర్గాలలో వారికి ఎటువంటి ప్రాతినిధ్యం ప్రమేయం లేకపోయినా అధిష్టానం ఆశీస్సులను, అలసత్వాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ వేలు పెడుతూ ఇటు స్థానిక నాయకులకు అటు క్యాడర్కు కొరకరానీ కొయ్యలుగా ఈ గెస్ట్ పొలిటిషన్ల పెత్తనంతో స్థానికంగా క్యాడర్ కు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా కొందరు నాయకుల పెత్తనం ఎలా ఉందంటే ఆయా నియోజకవర్గాలలో బయట నుంచి వచ్చి పెత్తనం చేయడమే కాకుండా స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలకు గాని ఇన్చార్జులకు గాని సమాచారం కూడా ఇవ్వకుండా ఏకంగా అధికారులకే ఆదేశాలు జారీ చేస్తున్నారంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**ఆదాయ మార్గాలే టార్గెట్,,**

ఈ గెస్ట్ నాయకులకు పార్టీలతో పనిలేదు, గతంలో కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో అవసరం లేదు, వారు ఏ పార్టీ వారైనా టిడిపితో ఎంత వైరం ఉన్న తమకు కావలసింది ముట్టితే చాలు ఏ నియోజకవర్గాలలో అయినా జోక్యం చేసుకొని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు దగ్గరుండి వారి పనులను చక్కబెడుతూ స్థానిక టిడిపి నాయకులకు వైసీపీ నాయకుల కంటే టిడిపిలో ఉన్న అతిపెద్ద నాయకులే ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వస్తున్నాయి. మరి తమ ఇంటిదగ్గ పెట్టుకోలేని చాలామంది నాయకులు పక్కింటి వ్యవహారాలలో జోక్యం చేసుకుంటే నేడు కాకపోయినా భవిష్యత్తులో వేలుతో పాటు ఒళ్ళు కూడా గుల్లవడం ఖాయమని పలువురు తెలుగు తమ్ములు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సొంత గ్రౌండ్లో ఒక్క రంగు కూడా చేయలేని బ్యాట్స్మెన్ బయటికి గ్రౌండ్లో సెంచరీ బాధ తమ అంటూ ముందుకు వస్తే గాయాల పాలవడం తప్ప ఉపయోగం ఏమీ లేదని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి అతిపెత్తనం నాయకులకు అడ్డుకట్ట వేసి ఎవరి పని వారు చేసుకుంటూ వెళ్లేలా అధిష్టానం ఆదేశాలు జారీ చేయకపోతే భవిష్యత్తులో టిడిపికి టిడిపి ఏ ప్రధాన శత్రువుగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు తెలియజేస్తున్నారు.

# చిన్న ఓరంపాడు వద్ద రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రవి అనే రైతు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం రవి తన సైకిల్‌పై పొలానికి వెళ్తుండగా, చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డు వద్ద సైకిల్ నుంచి అకస్మాత్తుగా అదుపుతప్పి కింద పడిపోయారు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన బైక్ ఆయనను ఢీకొనడంతో ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.



## ఘనంగా జమ్ములా పరమేశ్వరీ దేవి అమ్మవారి బోనాల జాతర మహోత్సవం





**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని దొరసాని పల్లె గ్రామంలో వున్న శ్రీ జమ్ములా పరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారికి మంగళవారం దొరసాని పల్లె గ్రామ పెద్దలు, జంగంపేట బేడ బుడగ జంగం సభ్యులు, స్థానికుల ఆధ్వర్యంలో బోనాల జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరలో భాగంగా దాదాపు 255 మేకపోతులను జంగంపేట వాసులు అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, దొరసాని పల్లె మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, గ్రామ నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు మురళీ రెడ్డి తదితర నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ జమ్ములా పరమేశ్వరీ దేవి అమ్మవారి ఆశీస్సులు జంగంపేట వాసులు, ప్రొద్దుటూరు వాసులపై వుండాలన్నారు. జంగంపేట వాసులు ఐకమత్యంగా ఈ జాతర నిర్వహించిన తరహాలో అందరూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## కనీస వేతనాలు 26,000 కల్పించాలి

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్.**




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారము దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులాపురం విజయమ్మ, ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పోరుమామిళ్ల ప్రాజెక్టు సహాయ కార్యదర్శి దస్తగిరిమ్మ,జ్యోతమ్మ ఇరువురు మంగళవారం సంయుక్తంగా మాట్లాడుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ లకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు జీతం పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, జీతాలు పెంచలేదని ప్రభుత్వ వైఖరిపై దీక్షలు ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వము అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఏమాత్రం పట్టించుకోకుండా మభ్యపెట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు సార్వత్రిక ఎన్నికలకు ముందు మీ హామీలన్నీ నెరవేరుస్తాం అని మాయమాటలు చెప్పి, ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ప్రభుత్వం ఏర్పడ్డాక పలుదఫాలుగా చర్చలకు పిలిచి విఫలం చేస్తూ వస్తుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము భవిష్యత్తులో గత ప్రభుత్వం మాదిరిగా గాలికి కొట్టుకొని పోతుందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి అంగన్వాడీ ఉద్యోగులు విజయవాడలో ప్రభుత్వాన్ని ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాల వీరయ్య, కుసులూరు రవి, విజయమ్మ, జ్యోతమ్మ, వాణి, ఫాతిమా, నరసమ్మ, బాలమ్మ, శాంతమ్మ, కాశమ్మ అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలను అంతర పంట గా సాగు చేస్తే అధిక దిగుబడులు



**పులివెందుల మేజర్ న్యూస్:** చిరుధాన్యాలను అంతర పంటగా సాగు చేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చునని పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త శివరామకృష్ణ అన్నారు. గత రెండు రోజులుగా పులివెందుల పట్టణంలోని ఏపీ కార్లు అరటి పరిశోధన స్థానం నందు పులివెందులలోని చీని తోటలో అంతర్పడ్డగా చిరుధాన్యాల పెంపకంపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ప్రాంతీయ ఉద్యాన పరిశోధన అసోసియేషన్ డైరెక్టర్ గోవిందరాజులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకార్ ఐఐఎంఆర్ హైదరాబాద్ నిధులతో ఎస్సీ సబ్ ప్లాన్ ప్రాజెక్టులో భాగంగా పులివెందుల లింగాల మండలంలోని పలు గ్రామాలకు చెందిన చీని తోటలో ఉన్న ఎస్సీ రైతులకు ప్లేయర్లు వర్మీ కంపోస్టు వేప పిండి, కొడవళ్ళు ఎరువులు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రత్యూష మాట్లాడుతూ పులివెందులలోని అగ్రికల్చర్ కళాశాల నందు చిరుధాన్యాలు అంతర్ పంటగా ఎలా వేసుకోవాలి యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది అన్నారు కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రేష్మ శిరీష మౌనిక రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ హైస్కూల్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**- హాజరైన విద్యాసంస్థల ఏజీఎం ఫణికుమార్**

**- ఆకట్టుకున్న విద్యార్థుల వార్షిక ప్రగతి నివేదికలు**





**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అద్భుతంగా సాగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు తమ విద్యా ప్రగతి,ప్రాజెక్టులు, నైపుణ్యాలు మరియు వార్షిక అభ్యాస ఫలితాలను తల్లిదండ్రుల ముందుంచి వివరించారు. ఈ కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడం మరియు తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా విద్యా ప్రగతిని పంచుకోవడమేనని ఆయన వివరించారు. ప్రతి విద్యార్థి తన పోర్ట్‌ఫోలియోను వివరించి,సంవత్సరం పొడవునా నేర్చుకున్న విషయాలను ప్రదర్శించాడు. ఈ సందర్భంగా నారాయణ స్కూల్స్ ఎజిఎం ఫణికుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్,ప్రెజెంటేషన్ స్కిల్స్ మరియు బాధ్యతాయుత భావాన్ని పెంపొందించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ప్రతిభను ప్రశంసించి,పాఠశాల నిర్వహణకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి నాంది పలికిందని,భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆంజనేయులు,కో- ఆర్డినేటర్ జ్యోతి,రెడ్డిశేఖర్,వైస్ ప్రిన్సిపాల్ రూబీ,రోజా,మణి,జయ,ఎట ఆంజనేయులు మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యేయతర సిబ్బంది పాల్గొన్నారు.

## వెటర్నరీ కళాశాలలో డి వార్మింగ్ పద్ధతులుపై శిక్షణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని గోపవరం లో వున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య కళాశాలలో పరాన జీవశాస్త్ర విభాగంలో మంగళవారం ఎఫ్ఎఎంఏసిహెచ్ఏ ఆధారిత డివారింగ్ పద్ధతులు గొర్రెల మంద ఆరోగ్యం మరియు మాంస ఉత్పాదకత పెంపొందించడానికి శాస్త్రీయ డి వార్మింగ్ పద్ధతులు పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి నుంచి పరాన్న జీవి శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ చంగల్ రాయులు, పశు వైద్య కళాశాల ప్రొద్దుటూరు అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ జ్ఞాని చరిత కో/ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస నాయక్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు డాక్టర్ చెంగల్ రాయులు జీవాల ఆరోగ్యం విషయంలో కంటిపొర రంగు ఆధారంగా వాటిలోని పరాన్న జీవుల మరియు జీవాల ఆరోగ్య పరిస్థితిని గుర్తుపట్టడానికి అవకాశం ఉందని ఆ విధంగా గొర్రెల ఆరోగ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేశారు. డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ గొర్రెలు ఆరోగ్యంగా ఉండాలంటే క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు మరియు టీకాలు వేసుకోవాలని రైతులకు సూచించారు. డాక్టర్ చరిత ఆధ్వర్యంలో ఇతర కళాశాల అధ్యాపకులు గొర్రెల పెంపకానికి సంబంధించిన సమగ్ర సూచనలు సలహాలు ఇచ్చి రైతుల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. విర్బాక్ కంపెనీ వారు రైతుల కొరకు సప్లిమెంట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు జమ్మలమడుగు ఎర్రగుంట్ల చాపాడు రాజుపాలెం మండలాల నుంచి 30 మంది గొర్రెల పెంపకదారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



**తొండూరు మేజర్‌న్యూస్:** కోర గుంటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం డీఎంహెచ్ఓ ఆఫీస్‌లో పనిచేయుచున్న డిప్యూటీ డెమో ఆర్. ప్రసన్న లత టీనేజ్ పిల్లలను సమావేశపరిచి టీనేజ్ ప్రెగ్నెన్సీపై అవగాహన కల్పించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీనేజ్ గర్భం(10-19 ఏళ్లలోపు) అనేదిశారీరక, మానసిక మరియు సామాజిక సవాళ్లతో కూడుకున్నది, ఇది తరచుగా ప్రణాళిక లేనిది ఇది అధిక రక్తపోటు అకాల ప్రసవము మరియు తక్కువ బరువు ఉన్న శిశువులకు దారి తీసే ప్రమాదం ఉంది, అవగాహన రాహిత్యం, లైంగిక విద్య లేకపోవడం, మరియు బాల్యవివాహాలు, దీనికి ప్రధాన కారణాలు. టీనేజ్ తల్లులలో ఎ క్లాం సియా (గర్భధారణలో ఫిట్స్), ప్రసూతి ఇన్ఫెక్షన్లు ఎక్కువ ఇవి టీనేజ్ తల్లులలో ఆరోగ్య ప్రమాదాలు సంభవించేవి, మరియు పరిణామాలు ఇది చదువుకు ఆటంకం, సామాజిక కలంకం, మరియు పేదరికం కి దారి తీయవచ్చు మరియు టీనేజ్ వయసుకు వచ్చిన పిల్లల ముందు తల్లిదండ్రులు కొన్ని అలవాట్లు మానుకోవాలి ఈ వయసులోని పిల్లలు చాలా యాక్టివ్‌గా ఉంటారు తల్లిదండ్రులు చేసే తప్పుల్ని ఇట్టే గ్రహిస్తారు ఈ పరిస్థితుల్లో అమ్మాయిల ఆరోగ్యం మరియు భవిష్యత్తు పై తీవ్ర ప్రభావం కాబట్టి సరియైన కౌన్సిలింగ్ మరియు కుటుంబం మద్దతు అవసరం, కాబట్టి ఆరోగ్య ప్రమాదాలు మరియు పరిణామాలు జరగకుండా ఉండాలంటే సరియైన సమయంలో వివాహం చేసుకోవాలని తల్లిదండ్రులు అడుగుజాడల్లో నడవాలని సెల్ ఫోన్లలో అసభ్య అశ్లీలత సన్నివేశాలను,చాటింగ్ మొదలగునవి మానుకోవాలని ఈ మాను కొనడం వలన ఉన్నంత చదువును అభ్యసించవచ్చని, తల్లిదండ్రులకు మంచి పేరు మరియు కళాశాలకు మంచి పేరు తెచ్చిన వారవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్టర్ లక్ష్మీ రవణమ్మ, త్రివేణి మరియు ఏఎన్ఎంలు సుభాషిని, లక్ష్మీదేవి, ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు

**CHANGE OF NAMES**

I SHAIK BIKKU BAYIGARI BASHEERUNNISA W/O SHAIK BIKKU BAYIGARI KAREEMULLA, Resident of D.No.3/250. K SUNKESULA ROAD, KHAJIPET, KHAJIPET MANDAL, YSR Kadapa District, A.P, my name was wrongly recorded in my INDIAN PASSPORT (J7199018) Mistakenly mention that is BIKUBAYIGARI BASHEERUNNISA, but correct name as per my Aadhar card that is SHAIK BIKKU BAYIGARI BASHEERUNNISA and also my father and my mother surname was mistakenly mention that is BIKUBAYIGARI MABOOB VALI and BIKUBAYIGARI RUKHYYA BI but correct name's that is BANDI MAHABOOB VALI AND BANDI RUKHYYA BI and also my husband name was mistakenly mention BIKUBAYIGARI KAREEMULA but correct name that is SHAIK BIKKU BAYIGARI KAREEMULLA. for all purposes.

# పుణ్య నది జలాలలో స్థానమాడి సుప్రభాత సేవలో పాల్గొని







**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** అనుకున్న సమయం రానే వచ్చింది సుప్రభాత సేవతో మొదలై పవిత్ర కృష్ణ జలాలలో స్నానమాడి మహా క్రతువును మంగళవారం వేకువజామున మొదలుపెట్టారు 8వ తరం 12 మఠాధిపతిగా వెంకటాద్రి స్వామి పట్టాభిషేకానికి సమయం రానే వచ్చింది మంగళవారం నుంచి గురువారం వరకు మూడు రోజులపాటు ఈ క్రతు నిర్విఘ్నంగా కొన సాగ నుంది వేద పండితులు యజ్ఞ యాగాదులు నిర్వ హించి గురువారం కిరీటం ధరింపచేయను న్నారు. మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామి బ్రహ్మం సాగరశీలో కుటుంబ సమేతంగా వెళ్లి అక్కడ స్నానమాచరించి ఈ మహాక్రతువులో కందిమల్లయ్య పల్లె పున ప్రజలతో కలిసి వచ్చి ఈ మహా కృతంలో కొలువుదీరారు ఈ మహా కార్యక్రమాలను మేనేజర్ ఈశ్వర చారి కాబోయే మేనేజర్ ప్రసాద్ మఠాధిపతి సోదరులు దగ్గరుండి పర్యవేక్షించారు.గురువారం మఠాధిపతి అధిష్టించ బోయే సింహాసనం సైతం యాగశాల వద్ద సిద్ధంగా ఉంచారు ఈ ఉత్సవాలకు సంబంధించి ఇప్పటికే ప్రజలకు స్నేహితులు సన్నిహితులకు ఆహ్వానాలు పంపారు వచ్చిన వారందరికీ ఏర్పాట్లను చేశారు మరింతమంది బ్రహ్మంగారి భక్తులు మఠాధిపతి స్నేహితులు సన్నిహితులు అభిమానులు విరివిగా పాల్గొన్నారు. పట్టాభిషేకం అందుకోబోతున్న మఠాధిపతి దంపతులను అభినందించనున్నారు.

# వైభవంగా శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట పూజలు



**పెద్ద తిప్ప సముద్రం, మేజర్ న్యూస్ :** పెద్దతిప్ప సముద్రం మండలం సంపతి కోట గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట పూజలు నిర్వహించారు.శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని గ్రామ ప్రజలకుదర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం ఆలయం లో భక్తుల సమక్షంలో బ్రహ్మ ముహూర్తంలో విగ్రహప్రాణ ప్రతిష్ట. స్వస్తి పుణ్య హవాచకం. ఆలయ ప్రవేశం.రక్షాబాంధనం. నవగ్రహ కలస స్థాపన.నవగ్రహహోమం.కలశాభిషేకం. అమ్మవారికి అమృతాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ పుష్పాలతో అలంకరిం విశేష పూజ కార్యక్రమాలు జరిపారు. వైభవంగా జరిగిన ఈ పూజా కార్యక్రమాలకు సంపతి కోట గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు శ్రీ చౌడేశ్వరి దేవి సన్నిధిలో అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ వైభవంగా జరిగే విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ కార్యనిర్వహకులు తెలిపారు. తమ గ్రామంలో శ్రీ చౌడేశ్వరి దేవి విగ్రహ ప్రతిష్ట విశేష పూజలు నిర్వహించడం మంచి సుఖ సూచికమని గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా వై.వనజ బాధ్యతలు

▪ పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలిగా విశేష అనుభవం ▪ శుభాకాంక్షలు తెలిపిన కళాశాల అధ్యాపకులు,సిబ్బంది



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా ఎరికపాటి వనజ నియమితులయ్యారు.ప్రస్తుతం ఇక్కడ ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ సూర్య శేఖర్ రెడ్డి ఆరోగ్య కారణాలతో బాధ్యతల నుంచి తప్పుకున్నారు.దీంతో సోమవారం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా (ఐఏఎస్) నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నేపథ్యంలో మంగళవారం పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ గా వై.వనజ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2011లో ఏపీపీఎస్సీ డిగ్రీ లెక్చరర్ పోటీ పరీక్షలలో అత్యుత్తమ ర్యాంకు సాధించి మదనపల్లి మహిళా డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలిగా విధుల్లో చేరడం జరిగిందన్నారు.ప్రస్తుతం అదే కళాశాలకు ఎఫ్ఏసి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు.మాది ఉన్నత విద్యావంతుల కుటుంబమని మా తండ్రి ఎరికపాటి పరదేశి కుమార్ పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ సీఈఓగా పదవీ విరమణ పొందారని,మా సోదరి ఎరికపాటి ఇందిరా ప్రియదర్శిణి (ఐఈఎస్) పూర్తిచేసి ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయంలో డైరెక్టరుగా విధులు నిర్వహిస్తున్నారని,భర్త డాక్టర్ శ్రీనివాస్ పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలఏజీఎంగా పనిచేస్తున్నారన్నారు. అదేవిధం గా ప్రఖ్యాతి గడించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీ.హెచ్.డి చేస్తున్నట్లు వెల్లడిం చారు.విద్యార్థినుల ఉజ్వల భవిష్యత్తు,మహిళా కళాశాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆమె స్పష్టం చేశారు.ఇందులో భాగంగా ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన వై.వనజను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిటిపి మోహన్ బాబు, అధ్యాపకులు శ్రీనివాసులు,గురుమూర్తి, విష్ణుప్రియ, మోహనవల్లి,జ్యోతి సుబ్బరాయుడు,హాజీరా ఖానమ్, కుసుమ ప్రియ కళాశాల సిబ్బంది శేఖర్,మొగిలీశ్వరి తదితరులు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ వృత్తి పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసే వనజ ప్రిన్సిపాల్ గాబాధ్యతలుస్వీకరించడం శుభ పరిణామమని,ఆమె సారథ్యంలోకళాశాలమంచిఫలితాలు సాధించి, అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు.

# రైతుల రిజిస్ట్రేషన్ పక్కాగా చేపట్టండి

### జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మిట్ట మీద పల్లి గ్రామంలో నిర్వహించబడిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్ అధ్యక్షతన నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడు రైతులకు తామే స్వతహాగా పంట నమోదు చేసుకునే దానికి, పీఎం – కిసాన్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఏపీ ఎయిమ్స్ యాప్ నందు అవకాశం కల్పించిందని ,కావున ప్రతి ఒక్కరూ ఏపీ ఎయిమ్స్ డౌన్లోడ్ చేసుకోవాలి అని తెలియజేశారు. అంతేకాక ప్రస్తుత సీజన్లో సాగు చేసిన శెనగ, మినుము కంది మరియు పెసర పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పించిందని ,మన డీసీఎంఎస్ వెల్లటూరు కేంద్రం నందు కొనుగోలు చేసి దానికి అనుమతి ఇచ్చిందని కావున రైతులు దళారులకు అమ్మకుండా సంబంధిత డీసీఎంఎస్ కేంద్రానికి వెళ్లి అమ్ము కోవచ్చని తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితులలో సాగు చేసిన పంటలు అన్నిటికీ యూరియా సరిపడా గ్రామ రైతు సేవా కేంద్రాల్లో మరియు డీలర్ల వద్ద ఎమ్మార్పీకే అమ్మబడుతుందని కావున ఇంకా ఏమైనా ఎరువుల అవసరం ఉంటే సంబంధిత రైతు సేవా కేంద్రం వద్ద నమోదు చేసిన రెండు –మూడు రోజుల్లో తెప్పించి ఇవ్వడం జరుగుతుందని తెలియ జేశారు. ప్రతి గ్రామంలో ఉండే రైతుని ఫార్మర్ ఐడి వచ్చేలాగా అందరినీ రిజిస్ట్రేషన్ చేయించాలని ప్రభుత్వం రాబోయే రోజుల్లో పిఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ ఈ ఐడి ఆధారంగానే డబ్బులు వేస్తుందని కావున తప్పకుండా అందరినీ రిజిస్ట్రేషన్ చేయించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో విజయ భారతి ,మండల వ్యవసాయ అధికారి బి అరవింద నాయక్ , ఏ.ఈ. ఓ. గంగాధర్ మరియు వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వర ఆలయాన్ని తులసిరెడ్డి దర్శనం

### – స్వాగతం పలికిన ఆలయ సభ్యులు, సర్పంచ్



**వేంపల్లె మేజర్ న్యూస్:** నందిపల్లి గ్రామంలో వెలసిన శ్రీనందీశ్వరుడి ఆలయాన్ని మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత డా.తులసిరెడ్డి దర్శించుకున్నారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు, ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ సులోచనమ్మ, భక్తులు తులసిరెడ్డిని సాగర ఆహ్వానం పలికారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు, పుణ్యక్షేత్రాలు భారతీయసంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని అన్నారు. నందిపల్లి గ్రామంలో కోట్లు రూపాయల వ్యయంతో సర్వాంగ సుందరంగా ఆధ్యాత్మికత ఉట్టి పడేటట్లు నందీశ్వర ఆలయాన్ని నిర్మించిన ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, సర్పంచ్ సులోచనమ్మ, గ్రామస్తులు, దాతలను అభినందించారు. పరమేశ్వరుని నివాసం కైలాసం కాగా భూలోకంలో భూకైలాసంగా నందిపల్లినందీశ్వరఆలయాన్నినిర్మించారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ నందు పెన్షనర్ల సమస్యల పరిస్కారం కొరకు వైయస్ఆర్ జిల్లా గ్రంథాలయం సంస్థ ఛైర్మెన్ శ్రీ దాసరి భానుప్రకాష్‌కి వినతిపత్రం ఇచ్చినట్లు కడప జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు, కె శ్రీనివాసులు, సుబ్బరాజు, కోశాధికారి యస్ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలియజేసారు.పెన్షనర్లు పెన్షన్స్ కొరకు సరిపడ నిధులు కేటాయించాలని, పదవీవిరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన మొత్తం వేంటనే విడుదలకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరడంజరిగినది.ఈ సందర్భంగా శ్రీయుతఛైర్మెన్‌భానుప్రకాష్ మాటాడుతూ మీకు పెన్షన్స్ లకు పదవీవిరమణ చెందిన వారికి కావలసిన నిధులకొరకుప్రభుత్వందృష్టికితీసుకెళ్తాననితెలియజేసారు.కార్యక్రమంలో సుబ్బరాజు,కె.శ్రీనివాసులు,ఎస్.రంగనాథ్,డి.వి.చలంపెన్షనర్లు పాల్గొన్నారు

# సెకండ్ ఓపెన్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ –2026 పులివెందుల విద్యార్థుల ప్రతిభ

**పులివెందుల మేజర్‌న్యూస్:** ఈనెల 22 వ తేదీన ఆదివారం తిరుపతిలో జరిగిన సెకండ్ ఓపెన్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో మనపులివెందులవిద్యార్థినీవిద్యార్థులుపాల్గొన్నారు.పులివెందుల పట్టణానికి చెందిన బి.ఎస్.ఆర్ మార్స్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థినీ విద్యార్థులువారి ప్రతిభకనబరిచారు అనిఅలాగే బంగారు పథకాలు సాధించారు అని అకాడమీ అధినేత,కోచ్ బి.శ్రీనివాస్ రావు తెలిపారు.పథకాలు సాధించినవిద్యార్థినీ విద్యార్థులను పులివెందులలోని తల్లిదండ్రులు ప్రముఖులు అభినందించారు.అని కోచ్ తెలిపారు.బంగారు పతకం సాధించిన విద్యార్థులు. వి.హేతాత్రి, ఎం.చందు,బి.అన్విత,ఓ.జీవన శ్రీ,తన్మయి, రజితపథకంసాధించినవిద్యార్థులు. ఓ.జతిన్ రెడ్డి,బి.జస్విత,సుప్రియ,ఎన్.చిన్మయి. కాంస్య పథకం సాధించిన విద్యార్థులు ఎన్.పీయూష్,కిరణ్.



# 'శృంగార శాకుంతలం( వ్యాఖ్యానం) ఆవిష్కరణ'

**ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో' భారత భారతి 'పుత్తా పుల్లారెడ్డి సాహిత్య సమాలోచన రెండు రోజుల జాతీయ సదస్సులో భాగంగా ఫిబ్రవరి 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు కడప ఐఎంఏ హాల్లో పుత్తా పుల్లారెడ్డి వ్యాఖ్యానం చేసిన శృంగార శాకుంతలం (బాలా నందినీ వ్యాఖ్య) గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్నట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మన వ్యాఖ్యాన కర్తలు అనేక ప్రబంధాలకు వ్యాఖ్యానాలను సంతరింప చేశారని, అయితే ఇంతవరకు పిల్లలమర్రి పినవీరభద్ర కవి రచించిన శృంగార శాకుంతల ప్రబంధానికి వ్యాఖ్యానాలు రాలేదని, మొదటి వ్యాఖ్యనాన్ని పుల్లారెడ్డి చేయడం నిజంగా అభినందనీయ మన్నారు. పినవీరభద్ర కవి మహాభారతంలో ఉండే కొంత కథను, కాళిదాసు అభిజ్ఞాన శకుంతల నాటకంలో ఉండే కథను కొంత తీసుకొని స్వకపోల కల్పిత సన్నివేశాలను సృష్టించి' శృం గార శాకుంతలం' అనే పేరుతో 773 పద్యాలతో అద్భుతమైన ప్రబంధంగా తీర్చిదిద్దారని, ఈ ప్రబంధానికి మూడు సంవత్సరాలు శ్రమించి పుల్లారెడ్డి విశిష్టమైన పంథాలో, నిష్పాక్షిక దృష్టితో 700 పేజీల గొప్ప గ్రంథాన్ని వెలువరించడం ముదావహమని, తెలుగు సాహిత్య లోకానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా ప్రబంధాలపై పరిశోధన చేసే తెలుగు విద్యార్థులకు దారి దీపంగాఉపయోగపడుతుందన్నారు. గత సంవత్సరంలో పిల్లలమర్రి పినవీరభద్రకవి రచించిన జైమిని భారతాన్ని పుల్లారెడ్డి' ఆంధ్ర జైమిని భారతం,లలితానందినీ వ్యాఖ్య 'పేరుతో 1200 పేజీల ఉద్గ్రంథంగా వెలువరించారని, 80 సంవత్సరాలు పైబడిన వయస్సులో ఆయన చేస్తున్నసాహిత్యకృషి తెలుగు సాహిత్య ప్రపంచానికే గర్వ కారణం అన్నారు. శృంగార శకుంతల వ్యాఖ్యాన గ్రంథాన్ని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఆవిష్కరిస్తారని, ప్రసిద్ధ అవధాని మేడసాని మోహన్ సమీక్ష చేస్తారని,కార్యక్రమంలోఆచార్యరాచపాలెం చంద్ర శేఖర రెడ్డి, ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్‌ఫైనార్ట్స్‌విశ్వవిద్యాలయంఉపకులపతి ఆచార్య బి జయరామిరెడ్డి, ఆచార్య శలాక రఘునాథ శర్మ, డాక్టర్‌పుత్తాబాలిరెడ్డితదితరులు పాల్గొంటారన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం జీవన మిత్ర ఫౌండేషన్ ముందడుగు

**పాటూరు హైస్కూల్‌లో పరీక్షా సామాగ్రి పంపిణీ**

**నందలూరు మేజర్‌న్యూస్:** పాటూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా జీవన మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆత్మీయ ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. రాబోయే వార్షికపరీక్షలనుదృష్టిలో ఉంచుకుని, పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన పూర్తి స్థాయి పరీక్షా సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవన మిత్ర ఫౌండేషన్ ప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మీ తల్లిదండ్రులు ఎండనక, వాననక పొలాల్లో, కూలి పనుల్లో చెమటోడ్చుతున్నారు అని. అది కేవలం మీ కళ్లలో ఆనందం చూడాలని, మీరు రేపు సమాజంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని మాత్రమే. వారు పడుతున్న ప్రతి కష్టం మీ చదువుకు పెట్టుబడిగా మారుతోంది అని,పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదు అని ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు, పరీక్షలకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ చిన్న సాయం చేస్తున్నామని వారు ఆవేదనతో కూడిన భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరబల్లి



జయకుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గురివి వాసు , కోశాధికారి గుండాల జానకి రవితేజ, కార్యదర్శి అశోక్ రెడ్డి, ముఖ్య సలాహదార్లు చలపాటి కృష్ణ (నగేష్) , ఆంధ్ర శివారెడ్డి కమిటీ సభ్యులు సయ్యద్ జుల్ఫీ, వరప్రసాద్, దేవిసెట్టి తులసి రామ్, దేవరపల్లి సాయి కుమార్,కొండేటి సుదర్శన్, బూపాలంసునీల్ ,చింత నవీన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# పాఠశాల,కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధికి అధికారుల సానుకూల స్పందన

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కొడూరు నియోజకవర్గ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కొడూరు ఈ జెఏసి అధ్యక్షులు ముత్యాల పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల పెంచలయ్య ఆధ్వర్యంలో కోడూరు ఈ జెఏసి సెక్రటరీ, మక్కా రాజశేఖర్, ట్రెసరార్,ఏ. గోపి, వైస్ ప్రెసిడెంట్ లు ఎస్.ఎన్. శ్రీనివాసులు, నరసింహ రెడ్డి, చంగలరాజు , తులసి, తిరుపతి



జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఎపిఎస్ ఎస్‌డిసి విభాగానికి చెందిన అధికారులు లోకనాథం సురేష్‌లనుకలసి నియోజకవర్గంలోని పాఠశాలలు, కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈవిషయంపై అధికారులు సానుకూలంగా స్పందించి, అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఈ జెఏసి అధ్యక్షులు ముత్యాల పెంచలయ్య తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడే విధంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

# కనీస సామర్థ్యాలను సాధించాలి

- **జిఎఫ్ఎల్ఎన్ పై ప్రాంతీయ స్థాయి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం**
- **పాల్గొన్న రాయలసీమ జిల్లాల ఎంఈఓలు, డైట్ అధ్యాపకులు**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని అర్చనా కళాశాలలో మంగళవారం ఉదయం రాయలసీమ ప్రాంతానికి చెందిన అన్నమయ్య, కడప, తిరుపతి, చిత్తూరు జిల్లాల ఎంఈఓ1, ఎంఈఓ2లు 236 మందికి మరియు 27 మంది డైట్ అధ్యాపకుల కోసం గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ పై రెండు రోజుల ప్రాంతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం, కడప జిల్లా డీఈవో శంషుద్దీన్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రాథమిక స్థాయిలో చదువుతున్న 1 నుండి 5వ తరగతి విద్యార్థులలో చదవడం, రాయడం మరియు ప్రాథమిక గణిత నైపుణ్యాలను బలోపేతం చేయడమేనన్నారు. ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. మార్చి 2026 నాటికి ప్రతి విద్యార్థి గ్యారెంటెడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి సాధించేలా 75 రోజుల కార్యాచరణ ప్రణాళికను పగడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ 75 రోజుల యాక్షన్ ప్లాన్‌లో తెలుగు, ఇంగ్లీష్ మరియు గణిత అంశాలపై దినసరి కార్యకలాపాలు సమగ్రంగా పొందుపరచబడ్డాయన్నారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని ఆధారంగా తీసుకుని వారిని స్ట్రీమ్, మౌంటెన్ మరియు స్కై అని మూడు విభాగాలుగా విభజించడం జరిగిందన్నారు. క్లస్టర్ కాంప్లెక్స్ హెడ్‌లు మరియు ఉపాధ్యాయులు పాఠశాలలకు పంపిణీ చేసినటిఎల్ఎంలనుసమర్థవంతంగా ఉపయోగించి రోజువారీ బోధనలో అమలు చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా రాయలసీమ జిల్లాల్లో జిఎఫ్ఎల్ ఎన్ మలు మరింత బలోపేతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చన కళాశాల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి, ఏయంవో అసాదుల్లా భాష, రాయచోటి, మదనపల్లి, చిత్తూరు, తిరుపతి, పుత్తూరు ఉప విద్యాశాఖాధికారులు నాగయ్య, లోకేశ్వర్ రెడ్డి, ఇందిర, ఇందిరా దేవి, మహేశ్వర్, డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్లాల ఆలయానికి దాత ఉదారత

**రూ2 లక్షలు సిజిఎఫ్ కుజమ**



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** వెల్లాలశ్రీచెన్నకేశవసంజీవరాయస్వామి పై భక్తుల భక్తి భావం తొనకిసలాడుతోంది పురాతన ఆలయ పునః నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్‌కు పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తున్నారు మంగళవారం మండల పరిధిలోని పగడాల గ్రామానికి చెందిన గూడ రామ మోహన్ రెడ్డి రూ 2,00,000 లక్షలు ఆలయ పునః నిర్మాణానికి విరాళం అందజేశారు దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ ఆధ్వర్యంలో శ్రీ సంజీవరాయ స్వామి ధ్యాన మందిరంలో దాతకు ఆలయ అర్చకులు శేష వస్త్రం అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు దాత ఆయన కుటుంబీకులకు శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వేద ఆశీర్వాదం చేశారు

# ఏఐటీయుసి జిల్లా కార్యదర్శిగా కే కల్పన ఎన్నిక

**అభినందించిన మండల ఆశా వర్కర్స్ యూనియన్**



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** ఏఐటియుసి కడప జిల్లా 12వ మహాసభలు 22, 23 తేదీలలో కడపలో జరిగిన సందర్భంగా ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. కల్పనను ఏఐటియు సి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా మహాసభలో ఎన్నుకున్నారని అందుకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ పెండ్లి మరి మండల శాఖ నాయకులు చంద్రావతి, పి సుబ్బమ్మ, లక్ష్మీ భవాని, పార్వతి, భారతీ లు హర్షం వ్యక్తం చేశారు. రెండు రోజులు పాటు కడపలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా మహాసభలో పెండ్లిమర్రి మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన కే కల్పన ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ కార్మిక సమస్యల పైన నిరంతరం పోరాటాలు సాగిస్తూ జిల్లాలోని ఆశా వర్కర్ల సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు నడుస్తున్న కల్పనను జిల్లాకార్యదర్శిగాఎన్నుకున్నఏఐటీయూసీ జిల్లా నాయకులకు సిపిఐ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారన్నారు

# రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్‌లో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ



**నందలూరు మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయిలో ఆర్కే ఒలింపియాడ్ నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో శ్రీ అన్నమాచార్య అకాడమీ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ సమ్మెటశివప్రసాద్ తెలిపారు. కడపలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రం నలుమూలల నుంచి 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో అన్నమాచార్య విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించడం విశేషమని పేర్కొన్నారు. అబాకస్ విభాగంలో సి. తేజశ్రీ ప్రథమ స్థానం, పి. ధావన్ ద్వితీయ స్థానం సాధించగా, వేదిక్ మ్యాథ్స్ వివిధ మాడ్యూల్స్‌లో జోయా మెహక్, యస్వంత్, హరి లోహిత్ తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏనుగుల బాలాంజనేయులు, డైరెక్టర్లు మాడపూరి హేమలత, సమ్మెట ఉమా మహేష్, ఉపాధ్యాయులు షఫీ ఉల్లా, స్రవంతి, శివకుమారి, గోపిక, కృష్ణవేణి, భాగ్యలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారికి ఆర్థిక సహాయం అందజేత



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్** : కోడూరు పట్టణం కృష్ణానగర్ చెందిన బద్రి విజయలక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.47,746/- విలువైన చెక్కును వారి నివాసం వద్ద లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీనాయకురాలు ముక్కావరలక్ష్మిఅందజేశారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యం లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తుంది. అర్హులైన ప్రతి కుటుంబానికి సీఎంరిలీఫ్ ఫండ్సహాయంఅందేలా కృషికొనసాగుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలోజయప్రకాశ్కూటమినాయకులుస్థానికకార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డి



**పులివెందుల మేజర్న్యూస్** : పులివెందుల మండలం నల్గొండవారిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు నాగేంద్ర రెడ్డి బావమరిది హరనాథ్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. నాగేంద్ర రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించిన ఆయన, వివాహ వేడుకకు విచ్చేసిన స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టీడీపీ నాయకులు అంకిరెడ్డి ప్రసాద్రెడ్డి, అంకిరెడ్డిసుబ్బారెడ్డి టీడీపినాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# గోపవరం పంచాయితీ పరిధిలో విద్యుత్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్;** గోపవరం పంచాయితీ పరిధిలో విద్యుత్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య అధికారులకు సూచిం చారు. మంగళవారం ఆయన.మండల పరిధిలోని గోపవరం పంచాయితి భగత్ సింగ్ కాలనీ ద్వారాకానగర్ లలో విద్యుత్ అంతరాయాలు ఉన్నాయని స్థానిక ప్రజలు తెలియజేయగా ఆ ప్రాంతాలను విద్యుత్ అధికారులతో కలసి సందర్శించి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు వివరించారు. కాలనీల పర్యటనలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు జబ్బార్ హుస్సేన్, స్థానిక నాయకులు డి గంగా సుధాకర్ యాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకటకృష్ణ యాదవ్, సిమెంట్ చంద్రమోహన్ రెడ్డి, వెంకట రాముడు, శ్రీనివాస్ రెడ్డి, కుళ్ళు శీను యాదవ్, కొండారెడ్డి, నరసింహులు, ఓబులేసు ఆచారి, పామిడి యాదవ్, సునీల్ యాదవ్, లక్ష్మయ్య యాదవ్ పాల్గొన్నారు.



# మిట్స్ వర్శిటీలో ఎయిరో మోడలింగ్ డిజైన్ శిక్షణ కార్యక్రమం

### – హాజరైన అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎం.రఘువీర కుమార్




**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు యెన్.సి.సి 11 ఎయిర్ వింగ్ కేడెట్ల కోసం రెండు రోజుల పాటు ఎయిరోమోడలింగ్ డిజైన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎయిరోమోడలింగ్ అడ్వెంచర్ శిక్షణలో నిపుణుడైన అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్,ఫ్లయింగ్ ఆఫీసర్ ఎం.రఘువీర కుమార్ (బద్వేల్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా కేడెట్లను జాతీయ స్థాయి వాయు సైనిక్ క్యాంపు (వీ.ఎస్.సి) పోటీలకు సిద్ధం చేయడం ప్రధాన లక్ష్యమన్నారు. విమానాల ప్రాథమిక సూత్రాలు,గాలి ఒత్తిడి,సమతుల్యత వంటి అంశాలపై అవగాహన పొందడం ద్వారా విమానయాన రంగంపై స్పష్టమైన అవగాహన కలిగిస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విమాన నమూనాల తయారీ మరియు ఫ్లయింగ్ నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. ఇటు వంటిశిక్షణలద్వారాకేడెట్లలోసాంకేతిక జ్ఞానం, క్రమశిక్షణ,టీమ్‌వర్క్‌నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ఈ శిక్షణ భవిష్యత్తులో ఎయిర్ ఫోర్స్,విమానయాన ఇంజినీరింగ్ మరియు రక్షణ రంగాల్లో కెరీర్ అవకాశాలకు బలమైన పునాదిఅవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,ఎన్.సి.సి 11 ఎయిర్ వింగ్ కేర్‌టేకింగ్ ఆఫీసర్‌చరణ్ కూచి మరియు ఎన్.సి.సి ఎయిర్ వింగ్ క్యాడెట్ విద్యార్థులు పాల్గొన్నారు.



# పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

**కలకడ మేజర్న్యూస్:** సత్యవతి బహుదానదుల సంఘమమైన ఝరివద్ద వెలసిన శాతవాహనుల కాలంనాటి పురాతన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక బాలయ్య గారి పల్లి సర్పంచ్ విశ్వనాథ ప్రాంగణాన్ని జెసిబి యంత్రాలతో చదును చేయించారు. ఆలయానికి సంబంధించిన కోనేరుతో సహా మూడు ఎకరాలలో ఉన్న రాళ్లు పిచ్చి కంప చెట్లను తొలగించారు. ఇటీవల జరిగిన ఝరీ ఉత్సవాలకు ప్రభుత్వం రోడ్లు విద్యుత్ సౌకర్యం కల్పించారు. తోటిపల్లికి చెందిన వి.రెడ్డప్ప ఆలయ అభివృద్ధికి 20 వేల రూపాయలు వితరణ అందజేసినట్లు సర్పంచ్ తెలియజేశారు. దాతల సహకారంతో అభివృద్ధికి కృషిచేస్తామనిఈసందర్భంగాతెలియజేశారు. ఈకార్యక్ర మంలో స్థానిక టిడిపి నాయకుడు కోటేశ్వర రావు పాల్గొన్నారు.



# చింతకుంటలోని మలి పెళ్లి వేడుకలలో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు, మేజర్న్యూస్ :** కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చింతకుంట గ్రామంలోని మలి పెళ్ళి వేడుకలలో చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఆ గ్రామానికి చెందిన లోమడ రాఘవ రెడ్డి కుమార్తె విష్ణు ప్రియ అనంతపురం పట్టణానికి చెందిన కోగటం వేణుగోపాల్ రెడ్డి కుమారుడు విష్ణు ప్రియతమరెడ్డిల మల్లి పెళ్ళి వేడుకలలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి , మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టి పల్లె రఘురామిరెడ్డి,అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, దువ్వూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, వైసిపి నాయకులు లోమడ వీర శేఖర్ రెడ్డి, మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, చుట్టు పక్కల గ్రామ ప్రజలు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

### పొదుపు, పెట్టుబడులపై నిపుణుల సూచనలు



**పుల్లంపేట, మేజర్న్యూస్;** తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం కొత్తపేట గ్రామపంచాయతీ నందు ఎస్బిఐ యూనియన్ బ్యాంక్ మేనేజర్స్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ మేనేజర్ బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలంటే ఆర్థిక అక్షరాస్యత అత్యవసరమని గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్థిక జ్ఞానం పెంపొందించేందుకు ఆర్థిక అక్షరాస్యత ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు యూనియన్ బ్యాంక్ మేనేజర్ నిసర్ అహ్మద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బ్యాంకింగ్ సేవలు, పొదుపు అలవాట్లు, డిజిటల్ లావాదేవీలు, బీమా పి ఎం ఎస్ బి .వై పీఎం జేజే వై. ఎస్ఎస్ వై ఇన్సూరెన్స్ సంబంధించిన వాటిని నామిని ముఖ్యమని మరియు పెట్టుబడులపై నిపుణులువివరించారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో మోసాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, ఓటిపి వివరాలు ఎవరికీ చెప్పకూడదని, బ్యాంక్ ఖాతా వివరాలు రహస్యంగా ఉంచాలని సూచించారు. చిన్న మొత్తాలైనా క్రమం తప్పకుండా పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తు భద్రంగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలు, బీమా పథకాలు, పెన్షన్ పథకాల ప్రయోజనాలను వివరించి ప్రజలను వాటిని వినియోగించుకోవాలని ప్రోత్సహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, యువత, రైతులు కార్యక్రమంలో పాల్గొని సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ మహేష్. నిజాముద్దీన్. శివయ్య. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# డైంజర్.. ప్రమాదం పొంచుంది, విద్యుత్ అధికారులు స్పందించాలి

### – తుప్పుపట్టిన పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించండి

**వేంపల్లె మేజర్న్యూస్:** డైంజర్.. ప్రమాదం పొంచుంది, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి తుప్పు పట్టిన పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని స్థానిక ప్రజలు రోడ్డుపైకి వచ్చారు. వివరాల్లోకి వెళితే స్థానిక ఆరోవార్డు పరిధిలోని, పాతపేట వీధిలో పుల్లగూర నాగరాజు కిరాణా షాపు వద్ద ఉన్న విద్యుత్ స్థంభం అడుగున పూర్తిగా తుప్పు పట్టిందని.. ఆ స్థంభం ఎప్పుడు ఒరిగి కింద పడుతోందో అన్న భయాన్ని కలిగిస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశామని, స్తంభాలు లేనందున వేసేందుకు వీలు లేదని, కొత్తవి వచ్చిన తర్వాత వేస్తామని సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. దీంతో మంగళవారం స్థానిక ప్రజలు ప్లే కార్డుల ద్వారా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ విషయం వైసిపి మండల ఉపాధ్యక్షుడు మునీర్ దృష్టికి రాగా.. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అధికారులు కూడా ప్రమాదం జరగక ముందే చర్యలు చేపట్టాలని, పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించి, కొత్తగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు బషీరున్,బికారి,నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.



# యునాని మెడికల్ కాలేజ్‌తో ప్రొద్దుటూరు విద్యార్థులకు ఒరిగేదేమీ లేదు

■ ఎన్నికల హామీలో భాగంగా ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజ్‌ని ఎమ్మెల్యే వరద ఏర్పాటు చేయాలి ■ వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** యునాని మెడికల్ కాలేజ్ రాకతో ప్రొద్దుటూరు విద్యార్థులకు ఒరిగేదేమీ లేదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు గత 10 రోజుల క్రితం ఎమ్మెల్యేనంద్యాల వరదరాజులరెడ్డి ప్రొద్దుటూరుకు యునాని మెడికల్ కాలేజ్ మంజూరు చేయించానని గర్వంగా తెలపడం, కూటమి నాయకులు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా వుందన్నారు. యునాని మెడిసిన్ చదవాలంటే విద్యార్థులు 10 లేదా ఇంటర్మీడియట్‌లో అరబిక్ గానీ, పర్షియా కానీ, ఉర్దూ కానీ చదివి వుండాలని, కారణం యునాని విద్య ఉర్దూ లోనే వుంటుందని వివరించారు. నీట్ రాసే విద్యార్థులు తొలుత ఎంబిబిఎస్, ఆ సీట్ రాని పక్షంలో వెటర్నరీ, తదితర విభాగాలు




ఎంచుకుని చివరగా ఈ యునానిని ఎంచుకుంటారని, కర్నూలులో ఇప్పటికే కళాశాల వున్నా అక్కడ 60 సీట్లు కేటాయిస్తే విద్యార్థులు చేరడంలో ఆసక్తి చూపడం లేదని తెలియజేశారు. యునాని గ్రీకు పదమని, అది గ్రీకు దేశంలో పుట్టిన వైద్యమని, దాన్ని ఇస్లాం మతస్తులు అభివృద్ధి చేశారని, అంతర్జాతీయంగా విలువైనది కాదని స్పష్టం చేశారు. ఎవరూ ఈ మెడికల్ కాలేజ్ ని కోరుకోని కారణంగా, మంత్రి సత్యకుమార్ ప్రొద్దుటూరు వాసి అవ్వడంతో ఈ కాలేజ్ ప్రొద్దుటూరు కు వచ్చిందే తప్పా, దీని కోసం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. మనదేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర, డిల్లీ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మాత్రమే ఈ కాలేజీ లు వున్నాయని, ఈ వైద్యం చిన్నచిన్న చికిత్సలకే పరిమితమని, కఫింగ్ థెరపీ, మసాజ్, వ్యాయామం, స్నానం ద్వారా వైద్యం దీని ప్రత్యేకత అని తెలిపారు. ఈ కాలేజీ ప్రొద్దుటూరు కు రావడం వలన కేవలం వరదరాజులరెడ్డి కుమారుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ రాజుపాలెం జడ్పీటీసీ పర్లపాడు మహేశ్వర రెడ్డి టెండర్‌దక్కించుకొని లాభపడతారని వివరించారు. ఎమ్మెల్యేనంద్యాలవరదరాజులరెడ్డిఎన్నికలకు ముందు తెలిపిన మెడికల్ కాలేజ్ సాధించని పక్షంలో విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తానని తెలిపారు.

# పొడదుర్తి,నేతపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పొడదుర్తి మరియు లేతపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయాధికారి ఎం,సరస్వతి. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో వరి మరియు వేరుశనగ పంటలను పరిశీలించినారు. వేరుశెనగలో నాటిన 40 మరియు 45 రోజుల కాలవ్యవధిలో జిప్సం తప్పనిసరిగా వాడినట్లయితే గింజ నాణ్యత పరిమాణము నూనె శాతము పెరుగుతుందని తెలియజేశారు. వరిలో కాలిబాటలు తప్పనిసరిగా ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్లు చొప్పున తీయాలని వీటి ద్వారా గాలి వెలుతురు మొక్కల మొదలగు బాగా అంది చీడపీడల సమస్య తగ్గుతుందని తెలిపారు. ఎకరానికి 20 చొప్పున జిగురు అట్టలు అమర్చినట్లయితే రసం పీల్చే పురుగులఉధృతితగ్గించవచ్చని సూచించారు. కమలాపురం మండలం లోని రైతులు తప్పనిసరిగా ఏపీ ఎఫ్ ఆర్ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని, ప్రతి రైతు సేవ కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొనని రైతుల జాబితాను సోషల్ ఆడిట్ నందు పొందుపరచారని,కావునరైతులు పరిశీలించి తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. శనగ విత్తనాల కొనుగోలు కొరకు సీఎం ఆప్ నందు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రతి రైతు సేవ కేంద్రం నందు ప్రారంభించబడినదని, కావున రైతులు సీఎం యాప్‌లో నమోదు చేసుకోనవచ్చని తెలి యజేశారు నమోదు చేసుకున్న రైతులకు ఏ తేదీన ఎంత ఉత్పత్తి ఎక్కడికి తీసుకు రావలెను అనే పూర్తి వివ




రాలు సంక్షిప్త సమాచారం ద్వారా వారి చర వాణికి పంపబడుతుందని, సమాచారం పొందిన రైతులు తమఉత్పత్తులనుసంబంధిత కొనుగోలు కేంద్రాలకుకేటాయించిన తేదీన తీసుకుని రావాలని తెలియజేశారు శనగమద్దతుధర 5875 రూపాయ లని తెలిపారు.కొనుగోలుపూర్తిఅయిన తరువాత ఆధార్ తో లింక్ అయిన ఖాతాకు డబ్బులు జమ చేయబడతాయనిఈఅవకాశాన్నిరైతులుసద్విని యోగం చేసుకోవాలనితెలిపారు కార్యక్రమంలో గ్రామ వ్యవసాయసహాయకురాలుషర్మిలరైతులు పాల్గొన్నారు.

# కందుల మహేశ్వరికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

– కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి పరామర్శ

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కడప జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ (కేఎస్ఆర్ఎం) కళాశాలల అధినేత కందుల రాజమోహన్ రెడ్డి సతీమణి కందుల మహేశ్వరి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి,ఏపీ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి తదితరులు ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇందులో భాగంగా కందుల రాజమోహన్ రెడ్డిని మరియు వారి కుటుంబ సభ్యులను నేతలు కలిసి పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా సింగం రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి కందుల కుటుంబం చేస్తున్న విశేష కృషిని,ఆ ప్రయాణంలో కుటుంబానికి మహేశ్వరి అందించిన అండదండలను ప్రశంసించారు. మహేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. విషయం తెలుసుకున్న ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిళా రెడ్డి కందుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారని, కష్టకాలంలో వారికి అండగా నిలవాలని సూచించారన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జ్ సమస్యలు పరిష్కరించండి

నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి

**నందలూరు మేజర్‌న్యూస్:** రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ సూచనల మేరకు నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి గుంటకల్ రైల్వే డివిజనల్ ఆఫీసు నందు సీనియర్ డిఈఎన్ కోఆర్డినేషన్ జి బి ఎస్ శ్రీనివాస్ ని కలిసి రైల్వే స్టేషన్ యార్డ్ సమీపంలో నూతనంగా నిర్మించినటువంటి రైల్వే అండర్ బ్రిడ్జ్ లోని సమస్యల లను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం డ్రై నేజి నీళ్ళు లీకేజీ అవుతున్నది అందువలన రైల్వే అండర్ బ్రిడ్జి నందు ప్రయాణికులు ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే లోపల వేసిన రోడ్ మార్గం గుంతలు ఉన్నాయని తెలపడం జరిగినది. అలాగే ఆర్ యు బి పైన షెల్టర్ నిర్మించాలని, సీసీ కెమెరాలు నిర్మించి ప్రయాణికులు భద్రతలు కాపాడాలని విన్నపించడం జరిగినది అన్నారు. పాదాచారులకు ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది తెలిపారు. మరియు ప్లాట్ ఫామ్‌ని పొడిగించ వలసినదిగా కొన్ని ట్రైన్లలో లేడీస్ కోచ్ ప్లాట్ఫారం కింద వైపున వస్తున్నది కనుక స్త్రీలు లేడీస్ కోచ్ ఎక్కాలంటే తీవ్రమైనటువంటి ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని కూడా తెలపడం జరిగినది .ఇందుకుగాను సీనియర్ డిఈఎన్ కోఆర్డినేషన్ సెక్షన్ రైల్వే ఇంజనీర్లతో ఫోన్లో మాట్లాడి ఆర్ యు బి యొక్క ప్రస్తుత పరిస్థితులను తెలుసుకోవడం జరిగినది.



ఆర్‌యుబి యొక్క సమస్యని రెండు వారాల లోపల పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టి నీరు లీకేజీ కాకుండాపటిష్టమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది ప్రజల భద్రత రిత్యా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపి ఖచ్చితమైనటువంటి హామీ ఇవ్వడం జరిగింది మరియు ప్లాట్ఫామ్ పొడిగింపు చర్య కూడా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది ఇందుకుగాను రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి రైల్వే డివిజనల్ సీనియర్ డిఈఎన్ కో- ఆర్డినేషన్ జి బిఎస్ శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలపడం జరిగినది

# ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ కలిసిన ఎద్దుల సాగర్



**నందలూరు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సమాచార కమిషనర్ ఒంటేరు రవి బాబు కలిసిన శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్ రవి బాబు మాకు మంచి మిత్రుడుశ్రేయోభిలాషి,నిజాయితీపరుడు గవర్నర్‌అపాయింట్ చేసిన రవిబాబు కలిసి ఈశాఖ పరమైన వివరాలు ముచ్చటించాము. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆర్‌టిఐనీ సక్రమంగా వాడుకుంటే అవినీతి తగ్గుతుంది, ప్రజల హక్కు సమాచార శాఖ హక్కు అనేది ప్రతి ఒక్కరికి ఒక ఆయుధం లాంటిదిప్రభుత్వానికి సంబంధించినప్రతిఒక్కరూదీన్ని ఉపయోగిం చుకోవచ్చు అన్యాయం జరిగిన, ఏదైనా ప్రజలకు, రక్షణ, ప్రజలు ఇప్పుడు ఆన్లైన్లో కూడా ఎవరికైనా సమాచార శాఖ కింద మీరు ప్రశ్నలు అడగవచ్చు, అందరు కూడా ఇలాంటి మంచి పనికి ఉపయోగించి ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశాభావంవ్యక్తంచేస్తున్నఎద్దుల విజయ సాగర్,అందుబాటులో ఉండే సమాచార శాఖఅనేవిభాగంలో ఒకమంచిగుర్తింపుస్థానంఉండేపదవి అలంకరించినందుకు, రవి బాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేయడమైనది

# రిటైర్డ్ గణితం టీచర్ బాలసుబ్బయ్య ఆకస్మిక మృతి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పుల్లంపేట మండలానికి చెందిన రిటైర్డ్ గణితం ఉపాధ్యాయుడు బాలసుబ్బయ్య ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే గ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి.పుల్లంపేటలోని ఎస్‌బివిడి సభ హై స్కూల్ లో గణితం ఉపాధ్యాయుడిగా సేవలందించిన బాలసుబ్బయ్య తన సేవాకాలంలో అనేక మంది విద్యార్థులకు విద్యాబోధనలు చేసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దారు. క్రమశిక్షణ, నిబద్ధత, బోధనలో ప్రత్యేక శైలితో ఆయన విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు.ఈ విషాద వార్త తెలిసి పూర్వ విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మా గణితం మాస్టర్ మృతి మమ్మల్ని అందరినీ కలిచివేసింది. ఆయన బోధనలు, మార్గదర్శనం మాకు జీవితాంతం ప్రేరణగా నిలుస్తాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఒత్తిడిని అధిగమించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

– హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబుబాకర్ సూచనలు

– 48 మంది విద్యార్థులకు పరీక్ష కిట్స్ పంపిణీ



**తంబళ్లపల్లి,మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణే విజయానికి తొలిమెట్టుగా ప్రతి విద్యార్థి ముందుకు కదలాలని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ పేర్కొన్నారు.మంగళవారం తంబళ్లపల్లి జడ్పి హైస్కూల్ నందు చదువుతున్న 48 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్షల కిట్‌అందించారు.ఈసందర్భంగాహెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్ధిక్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభతో ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు,చైర్మన్ సుగవాసి శివ కుమార్, ఉపాధ్యాయ బృందం మొయినుద్దీన్,సురేంద్ర నాయక్,దొరస్వామి నాయుడు,సునీల్,వెంకటరమణ,చంద్రయ్య,ప్రతాప్ రెడ్డి,హెల్పింగ్ మైండ్స్ సభ్యులుబషీర్,సిరాజ్,కళ్యాణ్,అబ్దుల్లా,అమీన్,సైషావల్లి పాల్గొన్నారు.

## శరీర పెరుగుదలకు రోగ నిరోధక శక్తి అవసరం

– సిహెచ్ఓలు రాణి, దేవి




**వేంపల్లె మేజర్‌న్యూస్:** మానవ శరీర పెరుగుదలకు రోగ నిరోధక శక్తి చాలా అవసరమని సిహెచ్ఓ లు రాణి, దేవి లు వెల్లడించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాల ద్వారా పోషకాహారం, ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్ మాట్లాడుతూ ఆహారంలో తీసుకోవాల్సిన మెళకువలను వ్యక్త పరిచారు. అలాగే సిహెచ్ఓలు మాట్లాడుతూ విటమిన్లు, కార్బోహైడ్రేట్లు, ప్రోటిన్ల ఉపయోగాలపై విభిన్న ఉదాహరణలతో వివరించారు. ఆహార కల్తీ వల్ల కలిగే పర్యావసనాలు ఎలా ఉంటాయో విపులంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లారీ బోల్తా డ్రైవర్ గాయాలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని కదిరి రోడ్డులో కంకర మిషన్ వద్ద మంగళవారం సాయంత్రం సిమెంట్ లారీ బోల్తా పడింది. ఎర్రగుంట్ల నుంచి బెంగళూరుకు సిమెంట్ లారీ తీసుకెళ్తూ ఉండడంతో కంకర మిషన్ సమీ పంలో సిమెంట్ లారీ బోల్తా పడింది దీంతో మస్తాన్ రెడ్డికి గాయాలయ్యాయి. గాయాలైన మస్తాన్ రెడ్డిని స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో సంఘ టన స్థలానికి వెళ్లి గాయాలు పాలైన మస్తాన్ రెడ్డిని చికిత్స కోసం పులి వెందుల సర్వజన ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

– సీఐ టి.నరసింహులు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని వేంపల్లె సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని నాగూరు గ్రామ సమీపంలో మంగతాయి జూదం ఆడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సిఐ టి.నరసింహులు, ఎస్సై తయ్యర్ హుస్సైన్, సిబ్బంది పాల్గొని 11 మందిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి రూ. 44900 లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా మెలగాలని, లేదంటే ఉపేక్షించేది లేదని సీఐ హెచ్చరించారు.

## నందిపల్లిలో కొనసాగుతున్న నందీశ్వర ఆలయ ప్రతిష్టా, కుంభాభిషేక మహోత్సవాలు



**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని నందిపల్లి గ్రామంలో రూ.6 కోట్లతో నూతనంగా నిర్మించిన శ్రీనందీశ్వర ఆలయ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయని ఆలయ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం వేదపండితుల నేతృత్వంలో గణపతి పూజ, యగశాల ప్రవేశం, కలశ స్థాపన, అంకురార్పణ, అగ్నిప్రతిష్ట, దీక్షాహోమం, వాస్తుహోమం, చండీ యాగం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. 26వ ఉదయం 11.38 లకు కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారిచే ఆలయ కుంభాభిషేకం జరుగుతుందని వేద పండితులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 5 రోజుల పాటు భక్తులకు అల్పాహారం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాలువీక్షించారు. వేంపల్లె మండల ప్రజలు నందీశ్వరుడి ప్రతిష్టా కార్యక్రమాల్లో పాల్గొని కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.



## కందుల మహేశ్వరి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** కడప నగరం రాజారెడ్డి వీధి కందుల అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న స్వర్గీయ కందుల శివానంద రెడ్డి గారి సోదరుడు కందుల రాజమోహన్ రెడ్డి సతీమణి కందుల మహేశ్వరి మరణించిన వార్త తెలిసి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి, మహేశ్వరి గారి భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఘనంగా అంకాలమ్మ వార్షికోత్సవం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో అంకాలమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత అయిన అంకాలమ్మ అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయప్రాంగణంభక్తులతో కిక్కిరిసిపోయింది. వేడుకల సందర్భంగా మహిళలు సంప్రదాయ కోలాటం ఆడుతూ భక్తి ఉత్సాహాన్ని చాటగా, గ్రామ యువకులు ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. పరిసర గ్రామాల నుండి వచ్చిన భక్తులు కూడా పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు కలగాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# జాయింట్ కలెక్టర్‌కు ఘన సత్కారం

ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్



**సిద్ధవటం, మేజర్‌న్యూస్ ;** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో సహకరించిన అతిరధులకు ఘనంగా సత్కరించామని ఆలయ పాలకవర్గ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ తెలిపారు సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంక మల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 15 న జరిగిన కార్యక్రమానికి రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు జాయింట్ కలెక్టర్ భావన, అడిషనల్ ఎస్పీ మనోజ్ హెగ్డే కు ఆలయమర్యాదలతోఘనంగా సత్కరించి స్వామి వారు తీర్థ ప్రసాదాలు అందించామని తెలిపారు ఇంచార్జ్ ఆలయ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి సమస్య లేకుండా ఉన్నత అధికారులు ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని గత ఏడాది కంటే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకున్నారని ఎక్కడ కూడా ఎటువంటి సమస్య లేకుండా పటిష్టమైన బందోబస్తు అధికారుల పర్యవేక్షణ రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జగన్‌మోహన్‌రాజుసహాయకార్యక్రమాలతో ఉత్సవాలు వైభవంగా జరిగాయని తెలిపారు సింగల్



విండో అధ్యక్షులు దశరథ నాయుడు మాట్లాడుతూ ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ గతంలో కూడా పాలకవర్గ చైర్మన్గా సేవలు అం దించిన వ్యక్తి అని అనుభవం గల వ్యక్తి మరోసారి స్వామి సేవకు చైర్మన్గా నియమితులు కావడం భక్తులకు అన్ని సౌకర్యాలుఏర్పాటుచేసి బ్రహ్మో త్సవాలు వైభవంగా జరిగాయన్నారు ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, ఆలయ ఇన్చార్జి ఈవో, శ్రీధర్ ఎండోమెంట్ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

## పన్ను వసూళ్లను పర్యవేక్షించనున్న డిడిఓ

పంచాయతీల అభివృద్ధికి సహకరించండి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని రంగ సముద్రం పంచాయతీలలో బుధవారం నుంచి చేపట్టనున్న పన్ను వసూలు ప్రత్యేక డ్రైవ్ ను బద్వేల్ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి వెంకట శేషయ్య పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలో పన్ను వసూలు 50 శాతం కంటే తక్కువ ఉందని, వసూళ్లను మెరుగుపరిచేందుకు బుధవారం నుంచి శుక్రవారం వరకు మండలములోని అన్ని పంచాయతీల అభివృద్ధి అధికారులతో ప్రత్యేక టీంలుఏర్పాటుచేశామన్నారు. వారుఉదయం ఏడుగంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పన్ను వసూలు డ్రైవ్ చేస్తారని పేర్కొన్నారు. పంచాయతీ వాసులు తమ పన్ను బకాయిలను త్వరగా చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆయనకోరారు. ఆస్తి పన్నును ఆన్లైన్లో మాత్రమే చెల్లించాలని నగదు చెల్లింపులు లేవని స్పష్టం చేశారు. ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోప్రసాద్‌రావులసైతంపన్నువసూళ్లనుపర్యవేక్షణచేస్తారని పేర్కొన్నారు.

## గ్రంథాలయాల పనివేళలు మార్పు చేయాలి

గ్రంథాలయ ఉద్యోగుల సంఘం

**కడప సిటీ మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం నందు వైస్సార్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ శ్రీ.దాసరి భానుప్రకాష్‌కి పాఠకులకు ఉపయోగకరంగా ఉండే గ్రంథాలయ పనివేళలకు మార్పు చేయాలనీ కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం వైఎస్సార్ జిల్లా శాఖా వినతిపత్రం సమర్పించడం జరిగినది.ప్రస్తుతం ఉన్న గ్రంథాలయ పని వేళలు ఉదయం 8 గంటల నుండి 11 గంటల సాయంత్రం 3 గంటల నుండి 6 గంటలవరకు ఉన్న విధానాన్ని తొలిగించి వాటి స్థానంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు కంటిన్యూగా ఉండే విధంగా మార్పు చేయాలని దీనితో నిరుద్యోగులకు, పోటీ పరీక్షలకుహాజరయ్యే విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మెన్ వినతిపత్రాన్ని సానుకూలంగా స్వీకరించి, గ్రంథాలయాల పని వేళల మార్పు విషయం జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో సమగ్రంగా చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలియ జేశారు. గ్రంథాలయ సేవలు ప్రజలకు మరింత సౌకర్యవంతంగా అందేలా పనివేళల విషయంలో సముచిత నిర్ణయం తీసుకుంటారని సంఘం



ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము ఈకార్యక్రమంలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాదెండ్ల బాబ్జి,ప్రధాన కార్యదర్శి కె. నవాబ్ జాన్, కోశాధికారి శ్రీరామ్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. ఇబ్రహీం,రాయలసీమ ప్రాంతీయ అధ్యక్షులు టి. సురేష్, మహిళా విభాగం సభ్యులు శ్రీమతి పి. లక్ష్మీనారాయణమ్మ, శ్రీమతి. డి. వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుప్పెడు మునగాకుతో ప్రయోజనాలు

– మునగ ఆకు కాయలు అంటే చాలామందికి ఇష్టం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వేడి వేడి సాంబార్ లో మునక్కాయ ముక్కలు కనబడ్డాయంటే నమిలి నమిలి పిప్పి మిగలే వరకు వదలము. అంత ఇష్టం అందరికి మునక్కాయలు రుచి అంటే. మునగ కాయలు మాత్రమే కాకుండా ఆకులు కూడా శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలను అంద జేస్తుందని చెప్పవచ్చు. శిలీంద్రాలు, బాక్టీరియా, కీటకాల సంహారిణిగా మునగాకు బాగా పనిచేస్తుంది. మునగాకులో పొటాషియం, బీటా కెరోటిన్, కాల్షియం, మాంసకృత్తులు, ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఆకుకూరల్లా మునగాకును కూడావివిధరకాలుగా వండుకుంటారు. మునగా కుల్ని ఎండబెట్టి పొడిగా చేసి సూప్ లలోనూ ఇంకా కారం పొడి లాంటి వివిధ పద్ధతుల్లో ఉపయోగిస్తారు. అంతేకాకుండా మునగవేరు క్రిమిసంహారిగానూ, గనేరియా, సిఫిలిస్ వ్యాధు లకు మంచి చికిత్సగా ఉపయోగ పడుతుంది. ఆకులు, బెరడు, వంటివి కంటి సమస్యలకు మంచి మందుగా పనిచేస్తుంది. ఇప్పుడు మునగాకుతో అద్భుతమైన చిట్కాలు ఏంటో చూద్దాం. కొంత మంది పిల్లలు రాత్రిళ్లు ఎక్కువగా పక్క తడుపు తుంటారు. అలాంటివారికి కప్పుడు మునగాకును కొద్దిగా పెసరపప్పుతో కలిపి కూరగా వండి పెడితే అద్భుత గుణాన్నిస్తుంది. అలాగే తాజా మునగాకు, ఆముదం రెండింటిని కలిపి ఉ డికించాలి. ఇలా ఉకిడికించిన మిశ్రమంను ఒక బట్టలో వేసుకుని వాత నొప్పులు, కీళ్ల నొప్పులు. బెణుకు నొప్పులు ఉన్న ప్రాంతాల్లో కాపడం పెడితే ఆ నొప్పులన్ని తొందరగా తగ్గుతాయి. అంతేకాకుండా గొంతుకు రెండువైపులా వచ్చే గవదబిళ్ళలపై మునగాకు ఉడికించిన మిశ్రమాన్ని చిన్న మూటగా కట్టి గోరువెచ్చగా ఉన్నపుడు పెట్టడం వల్ల గవదబిళ్ళలు తొందరగా తగ్గిపోతాయి. తాజామునగాను రసాన్ని తీసి శుభ్రమైన బట్టలో వడగట్టి ఆ రసాన్ని తేనెతో కలిపి తాగుతూ ఉంటే గొంతు సమస్యలు, నోటి పుండ్లు,ముఖ్యంగాలివర్‌సమస్యలు తొలగిపోతాయి. మునగాకుల్లో విటమిన్స్, ఎమినోయాసిడ్స్, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. క్యారెట్లు తింటే మాత్రమే వచ్చే విటమిన్ ఎ పది రెట్లు అధికంగా మునగాకు ద్వారా పొందొచ్చు. కళ్ల వ్యాధులకు సంబంధించిన మెడిసిన్‌లో మునగాకును వాడతారు. మునగాకుతో లభించే కాల్షియం పాలలో ఉన్న కాల్షియం తో పోలిస్తే మునగాకు లోనే ఎక్కువ ఉ ంటుంది. గర్భిణులు, బాలింతలకు మునగాకును ఆకుకూరలు మాదిరిగానే కూర వండి పెడితే వారికి అవసరం అయినా కాల్షియం, ఐరన్, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. బాలింతలకు పాలు తక్కువైనపుడు మునగాకును రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల పాలు పెరుగుతాయి. గుప్పెడు మునగాకులను వంద మిల్లీలీటర్ల నీటిలో వేసి ఐదు నిమిషాలు ఆ నీటిని కాచి చల్లారనివ్వాలి. చల్లారిన నీటిలో నిమ్మరసం, మిరియాల పొడి, ఉప్పు కలిపి తాగడం ద్వారా శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి. మరి గుప్పెడు మునగాకుల్లో ఇన్ని లాభాలు ఉన్నప్పుడు మీ ఆరోగ్యాన్ని పెంచుకోవడం కోసం మీ ఆహారాల్లో ఒక భాగంగా చేర్చుకోండి.



# మిట్స్ వర్శిటీలో "ఎక్సపర్ట్ సిస్టమ్స్ ఇన్ ఇంజనీరింగ్"పై అతిథి ఉపన్యాసం

– హాజరైన డి.అర్.డీ.ఓ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ ఏ.వేణుగోపాల్ రావు



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (అర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు మంగళవారం ఏఐసి టిఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి),న్యూఢిల్లీ వారి సహకారంతో విద్యార్థుల కోసం ఎక్సపర్ట్ సిస్టమ్స్ ఇన్ ఇంజనీరింగ్ అనే అంశంపై ప్రత్యేక అతిధి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన డి.అర్.డీ.ఓ మాజీ శాస్త్రవేత్త మరియు డిఫెన్స్ రంగంలో మెటలర్జీ మరియు ఆధునిక లోహ సాంకేతికతల అభివృద్ధిలో కృషి చేసిన డాక్టర్ ఏ.వేణుగోపాల్ రావు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సపర్ట్ సిస్టమ్స్ అనేవి మనుషుల అనుభవం జ్ఞానాన్ని కంప్యూటర్‌లో నిల్వ చేసి సమస్యలను పరిష్కరించే విధానమన్నారు. ఇంజనీరింగ్‌లో వచ్చే క్లిష్టమైన సమస్యలను నియమాలు మరియు ప్రత్యేక రంగానికి సంబంధించిన జ్ఞానం ద్వారా ఎలా పరిష్కరించవచ్చో ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. డిఫెన్స్ రంగంలో చేసిన పరిశోధనల ఆధారంగా,ముఖ్యమైన యంత్రాలు సరిగా పనిచేయడంలో,లో పాలనుముందుగా గుర్తించడంలోసరైన నిర్ణయాలు తీసు కోవడంలో ఈ సిస్టమ్స్ ఉపయోగాన్ని తెలిపారు. బ్లాక్‌బాక్స్ ఏ.ఐ మోడళ్లతో పోలిస్తే ఎక్సపర్ట్ సిస్టమ్స్ నిర్ణయాలు ఎలా తీసుకుంటాయో స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు. భవిష్యత్తులో తెలివైన నిర్ణయ వ్యవస్థలకు మంచి అవకాశాలు ఉన్నాయని,దేశ సాంకేతిక అభివృద్ధిలో ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. ఎక్స్‌పర్ట్ సిస్టమ్స్ మరియు కృత్రిమ మేధస్సు (ఎఐ)లో నైపుణ్యం కలిగిన ఇంజినీరింగ్ విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థలు అయిన డి.అర్.డీ.ఓ, ఇస్రో వంటి సంస్థలలో డేటా సైంటిస్ట్,సిస్టమ్ అనలిస్ట్,రోబోటిక్స్ ఇంజినీర్, ఆటోమేషన్ ఇంజినీర్‌వంటి అవకాశాలతోపాటు,క్వాలిటీ కంట్రోల్,డెసిషన్ సపోర్ట్ సిస్టమ్స్ అభివృద్ధి వంటి రంగాల్లో నైపుణ్యం సాధించడం ద్వారా విద్యార్థులు ఉన్నత వేతనాలు,అంతర్జాతీయ అవకాశాలు మరియు పరిశోధన రంగాల్లో మెరుగైన భవిష్యత్తునునిర్మించుకోగలరన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్‌పి. రామనాథన్,విభాగాధిపతిడాక్టర్‌ఎస్.పద్మ,కో–ఆర్డినేటర్ తారకేశ్వర్ రాజు, కో–కోఆర్డినేటర్లు జి.నితిన్,సుభాష్ దాస్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్చి 5న తెలుగు ప్రేక్షకుల ముందుకు 'విధాత' చిత్రం




- నిర్మాత డా.అప్పినపల్లి భాస్కరాచారి, దర్శకుడు మణికంత రాజేంద్ర వెల్లడి
- ఏబిసి ప్రొడక్షన్ ద్వారా తెరకెక్కిన మెదటి సినిమా
- ఆదరించాలని కోరిన దర్శక,నిర్మాతలు,చిత్రబృందం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మార్చి 5న ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ ప్రేక్షకుల ముందుకు విధాత సినిమా రాబోతోంది. ఇందులో సినిమా నిర్మాత మరియు కథానాయకుడు డాక్టర్ అప్పినపల్లి భాస్క రాచారి,దర్శకుడు మణికంత రాజేంద్ర బాబులు తలమునకలై వున్నారు. మదనపల్లె కేంద్రంగా స్థానికంగా ప్రతిభ కలిగిన నటీనటులతో,మెదటి ఏబిసి ప్రొడక్షన్ పైన తెరకెక్కిన మెదటి సినిమా గా విధాత చిత్రం చరిత్ర సృష్టించబోతోంది. నిర్మాతే సాహసం చేసి తన సినిమాను,ప్రేక్షక దేవుళ్ళు ఆదరిస్తారన్న విశ్వాసంతో,సొంతంగా సినిమాని విడుదల చేయడానికి నిర్ణయించుకున్నారు. సినిమా ప్రమోషన్ కోసం,చిత్రపరిశ్రమలోని,పెద్దల తో కలసి,వారి మద్దతును కూడగట్టారు. అంతేకాకుండా సినిమాను ప్రజలు,ప్రేక్షకులు దృష్టిని అకట్టు కోవడానికి విస్తృత ప్రచారానికి తెర తీసారు. ఇప్పటికే సెన్సార్ పక్రియను పూర్తి చేసుకున్న సినిమా మంచి సందేశంతో పాటు,అన్నివర్గాల ప్రజ లను అకట్టుకునేవిధంగా ఉంటుందని దర్శకులు రాజేంద్ర బాబు,నిర్మాత అప్పినపల్లి భాస్కరాచారి స్పష్టం చేశారు. మదనపల్లె నుండి ఏబిసి ప్రొడక్షన్ ఏర్పాటు చేసి,స్థానిక నేపథ్యం కలిగిన నటీనటు లతో,మదనపల్లె పరిసరాలతోపాటు బెంగుళూరు ,హైదరాబాద్,వైజాగ్ ప్రాంతాల్లో చిత్ర నిర్మాణం జరుపుకున్న విధాత చిత్ర నిర్మాణానికి సాహసం చేసిన నిర్మాత అప్పినపల్లి భాస్కరాచారికి ప్రేక్షకులు అండగా నిలిచి అందరిస్తే మదనపల్లె ఖ్యాతిని ఇనుమడింప చేయడంతోపాటు మరిన్ని చిత్రాలు నిర్మాణం చేయడానికి ముందుకు రావడం,నూతన నటులకు అవకాశాలు ఇవ్వడం,మదనపల్లె పేరు రాష్ట్రం,దేశ వ్యాప్తం కానుంది. విధాత చిత్రానికి దర్శ కులు,కెమెరా మెన్,ఎడిటర్ మణికంత రాజేంద్ర బాబు కాగా హైదరాబాద్ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంది. ఈ చిత్రానికి కథా రచయత అప్పలబట్ల సురేష్,గాయకులు సింధూజా శ్రీనివాస్,సురేష్ కాగా నటి నటులు మదనపల్లికి చెందిన వారేవున్నారు. కుటుంబం కలసి విక్షించే విధంగా,పాటలు,ఫైట్స్,హాస్యంతో అద్భుతమైన మ్యూజిక్‌తో తెరకెక్కినవిధాత చిత్రం హైదరాబాదు లో జరిగిన ప్రీమియర్ షోలో సినీ పరిశ్రమ వర్గాల పెద్దల నుండి ప్రశంసలు, అభినందనలు వెళు వెత్తాయి. ఈ చిత్రంలో ఒక చిన్న సాధారణ రైతు కూలీ,తన జీవితంలో తన కుటుంబాన్ని సర్వసాన్ని కోల్పోయి,అనంతరంతనజీవితంలోకొత్త ప్రస్థానాన్ని ఎలా ప్రారంభిస్తాడు,కుటుంబానికి తాను దూరం కావడానికికారణమైనవారికి ఎవిధంగా గుణపాఠం చెప్పి సమాజానికి ఎలాంటి సందేశం ఇచ్చాడో అనేవిధంగాముందుకుసాగేఈ సినిమా అద్భుతంగా వచ్చిందని,ప్రతిఒక్కరూకుటుంబసమేతంగా సినిమా ను చూసి ఆదరించి ప్రోత్సహించాలని కోరారు.

# నూలవీడులో 26న ఉచిత వైద్య శిబిరం

**గాలివీడు,మేజర్‌న్యూస్:** ఈనెల 26వ తేదీన నూలివీడులోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కరస్పాండెంట్ పొట్ల సుగుణమ్మ పేర్కొన్నారు. కడపకు చెందిన విద్యాసాగర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మోకాళ్ల నొప్పుల పై ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా మోకాలు నొప్పులు ఉన్నవారికి ఉచితంగా డిజిటల్ ఎక్సరే మిషన్తో అవసరమైన వారికి ఉచిత మోకాలి ఎక్సరే తీయబడునని పేర్కొన్నారు. రోబోటిక్ కీల మార్పిడి చేస్తున్న చికిత్సలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 26వ తేదీ ఉదయం 9 గంటల నుండి రెండుగంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. అవసరమైన వారు ఆధార్ కార్డు రేషన్ కార్డును తీసుకొని వచ్చి వారి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నూలువీడు పరిసర ప్రాంతాల్లో గ్రామాల్లోని ప్రజలు సద్వినియం చేసుకోవాలని కోరారు.

# అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

రెండవరోజు దీక్షలకు మద్దతు తెలిపిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు మంగళవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలోరెండవ రోజు దీక్షలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా అంగన్వాడి దీక్షలకు మద్దతుగా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీలు చేస్తున్న ఆందోళన న్యాయమైనదని అధికారంలోకి రాగానే వీరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన టిడిపి,జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని పట్టించుకోకపోవడం అన్యాయమనివారు విమర్శిం చారు, గత వైసిపి ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్ల పట్ల దుర్మార్గంగావ్యవహరించిన కారణంగా అంగన్వాడీలు కక్షకట్టుకుని వైసీపీ ప్రభుత్వాన్ని గద్దించారని, కూటమి ప్రభుత్వాన్నిఅందాలమేక్కించారని ఈ విషయాలు కూటమి నాయకులకు తెలియనివీ కాదని అంగన్వాడి లతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బతికి బట్ట కట్టింది లేదని ఇది చరిత్ర చెబుతున్న సాక్ష్యం అని కూటమి ప్రభుత్వం ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని వారుహితవు పలికారు. అనేక సంవత్సరాలుగ గోడ్డు చాకిరీ చేస్తున్నప్పటికీ వారి వేతనాల పెంపులో పెరుగుదల లేకపోవడం అన్యాయమని ఎమ్మెల్యేల ఎంపీల వేతనాలను లక్షల్లో పెంచుకున్న ప్రజా ప్రతినిధులను అంగన్వాడీల వేతనాలను పెంచే విష యంలో మినా వేశాలు లెక్కించటం దుర్మార్గమని సుప్రీం కోర్టు నిర్ణయానికి అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్,గ్రాడ్యుటి నిబంధనలను రూపొందించాలని మట్టి ఖర్చులను బిల్లు లతో సంబంధం లేకుండా అధికారులు వెంటనే మం జూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. రెండవ రోజు దీక్షలో యూనియన్ నాయకురాలు ధనలక్ష్మి, భారతి, నాగముని, లక్ష్మి, అనూష, ఉష, రామతులసి, వేదమ్మా, రమాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వెలుగు సంస్థలో ఇంటర్ జెనరేషనల్ బాండింగ్ ప్రోగ్రాం

– హాజరైన బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ ఎం.సహదేవరెడ్డి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో మంగళవారం దివ్యాంగులు,వయోవృద్ధుల,ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ తొమ్మిదొవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు,కరస్పాండంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డితో కలసి ఇంటర్ జెనెరేషనల్ బాండింగ్ కార్యక్రమం నిర్వహించారు.డెమెన్షియా స్క్రీనింగ్ కార్యక్రమం,సమగ్ర శ్రేయస్సు (హోలిస్టిక్ వెల్ బీయింగ్),ప్రొడ్యూక్టీవ్ ఏజింగ్ వర్క్ షాప్ సదస్సుకు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరెస్పాండంట్ సహదేవరెడ్డి,డాక్టర్ బి.రమేష్ బాబు,డీఎంహెచ్ఓ కార్యాలయం నుండి డాక్టర్ ఎం.ఫ్రూఖాన్ ఖాన్ మెడికల్ ఆఫీసర్ పీ.హెచ్.సి బొమ్మనచెరువు హాజరయ్యారు. ఇందులో భాగంగా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి సిబ్బందితో కలసి మదనపల్లె పట్టణంలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ను సందర్శించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఇంటర్ జెనెరేషనల్ బాండింగ్ ప్రోగ్రాంను విద్యార్థినీ,విద్యార్థులతో కలసి చెయ్యాలని కోరగా అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ చిన్నారులను ఉద్దేశించి వృద్ధులతోతమకున్నఅనుబంధాన్ని ఎలా బలోపేతం చేసుకోవాలి,వృద్ధుల యొక్క చట్టాలను గూర్చి, విలువలను గూర్చి ఎంతో చక్కగా వివరించారు. అనంతరం తొమ్మిదో తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు వృద్ధాశ్రమాన్ని సందర్శించి, వృద్దులతో కలసి ప్రేమతో పలకరించారు.వారికీ పండ్లు ఫలహారాలు అందజేశారు.విద్యార్థులు మాట్లాడుతూ వృద్దులు అందరూ ఉన్న ఎవరు లేనట్లు వృద్ధాశ్రమంలో చేర్పించిన వారి పిల్లలు దురదృష్టవంతులని,ఇక్కడికి వచ్చాక తమ అమ్మమ్మలు,నాయనమ్మలు గుర్తొస్తున్నారని ఎవరు లేకున్నా ఇలా అన్ని తామై సేవలను అందిస్తున్న వెలుగు సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.కృష్ణ కిషోర్,ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు సిబ్బంది అందరూ కలసి కరస్పాండంట్ సహదేవ రెడ్డిని శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు.హోలిస్టిక్ వెల్ బీయింగ్ ద్వారా వృద్దులకు యోగాను తమ దినచర్యలో భాగంగా చేర్చుకోవడం ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ బి.రమేష్ బాబు డీపీఎంఓ తెలిపారు.ఏదైనా కండరాలు వాడని పక్షంలో అవి బలహీన పడిపోతాయని,కాబట్టి ప్రతి ఒక్కరు శరీరంలోని ప్రతి కండరాలలో కదలికలు చేస్తూ ఉండాలని ,ప్రొడ్యూక్టీవ్ ఏజింగ్ వర్క్ షాపులో మ్యూజిక్, ఏదైనా మనసుకు ఆహ్లాదంగా ఉన్న పనిని ఎంచుకొని తమ మానసిక ప్రశాంతతను పెంచుకోవాలని కోరారు.యోగ మాస్టర్ అనిత లక్ష్మి యోగ యొక్క ఉపయోగాలను తెలియజేసి,వృద్ధులచేత సూర్యనమస్కారాలు చేయించారు.వృద్దులు తయారు చేసిన దీపంకాంతులు,ఒత్తులు,గ్రీటింగ్‌కార్డ్స్,వైర్ బుట్టలు, ఇలా తమకు వచ్చిన చేతి పనుల ప్రదర్శనలో పెట్టారు.చివరగా డెమెన్షియా స్క్రీనింగ్ కార్యక్రమంలో మెడికల్ టీం అంత కలసి డాక్టర్స్ ఆధ్వర్యంలో వృద్దులకు మెడికల్ చెకప్ చేసి ఉచితంగా మందులను అందజేశారు.అందరూ కలసి ప్రేమ విందులో పాల్గొని కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,వెలుగు సిబ్బంది ,బ్రిలియంట్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# గోవర్ధనగిరి శ్రీకృష్ణుడి ఆలయంలో భారీచోరీ

కట్టర్లతో గేట్లు,తలుపులు ధ్వంసం చేసిన దొంగలు – రూ.25 లక్షల నగదు,వెండి కిరీటాలు అపహరణ

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లెలో దొంగలు రెచ్చిపోయారు.ఏకంగా దేవుని గుడినే కొల్లగొట్టారు. అనపగుట్టలో కొలువున్న శ్రీకృష్ణుని ఆలయం తలుపులు,గేట్లను కట్టర్లతో ధ్వంసం చేసి రెండు హుండీలలోని నగదు,దేవుళ్ళ విగ్రహాలపై ఉన్న మూడు వెండి కిరీటాలు బంగారు తాళి బొట్లు, ఇతర నగలు,నగదును దొంగలు దోపిడీ చేశారు. మంగళవారం ఉదయం శ్రీకృష్ణుని ఆలయానికి పూజలు చేసేందుకు వచ్చిన ఆలయ పూజారికి గుడిలో చోరీ జరిగిందని గుర్తించి వెంటనే ఆలయ కమిటీకి సమాచారం అందించారు.వారు వెంటనే ఒకటవ పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ మహమ్మద్ రఫీ ఎస్సై రహీముల్లా, శ్రీరాములు,సిబ్బంది హుటాహుటిన అనపగుట్టకు చేరుకుని కృష్ణుని ఆలయంలో చోరీ జరగడాన్ని పరిశీలించారు.విషయాన్ని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి దృష్టికి తీసుకెళ్లడంతో డాగ్ స్క్వాడ్,క్లూస్ టీంలను మదనపల్లికు పంపించారు. అనపగుట్టలోని కృష్ణుని ఆలయం వద్దకు చేరుకున్న జాగిలాలు,క్లూస్ టీమ్ వేలిముద్రలను సేకరించి అణువణువుగాలించారు.దొంగలుపోలీసులకు చిక్కకుండా ఉండేందుకు,అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయంలో ఉన్న వాచ్‌మాన్ తన భార్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో చికిత్స కోసం వెళ్లడం గమనించిన దొంగలు గ్యాస్ కట్టర్లు వినియోగించి తలుపులు కిటికీలను ధ్వంసం చేసి గుడిలో ఉన్న రెండు పెద్దసైజు హుండీలను ధ్వంసం చేసి అందులోని నగదును పెద్ద మొత్తంలో అపహరించారు.అలాగే శ్రీకృష్ణుడి కిరీటం, సత్యభామ మెడలో ఉన్న బంగారు మంగళ సూత్రాలు,ఇతర దేవుళ్ల విగ్రహాలపై ఉన్న మూడు



వెండి కిరీటాలు సుమారు రూ.25 లక్షలకు విలువైన నగలు నగదు అపహరించుకు పోయారు. చోరీకి పాల్పడిన దొంగలను త్వరగా పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆలయ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.భక్తుల మనోభావాలను దెబ్బ తీసేలా,దొంగలు శ్రీకృష్ణుని గుడిలో చోరీకి పాల్పడం బాధాకరమన్నారు.నిందితులను త్వరగా పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడి వర్కర్స్ దీక్షలు జయప్రదం చేయాలి

– కనీస వేతనాలు 26,000 కల్పించాలి – సిఐటియు జిల్లా ఉపాధ్యక్షు భైరవ ప్రసాద్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారము దీక్షలు ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యురాలు ఓబులా పురం విజయమ్మ, ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పోరుమామిళ్ల ప్రాజెక్టు సహాయ కార్యదర్శి దస్తగిరిమ్మ,జ్యోతమ్మ ఇరువురు మంగళవారం సంయుక్తంగా మాట్లాడుతూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ లకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు జీతం పెంచాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంకల్పించాలని,జీతాలు పెంచలేదని ప్రభుత్వ వైఖరిపై దీక్షలు ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వము అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ఏమాత్రం పట్టించుకోకుండా మభ్యపెట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు సార్వత్రిక ఎన్నికలకు ముందు మీ హామీలన్నీ నెరవేరుస్తాం అని మాయమాటలు చెప్పి, ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ప్రభుత్వం ఏర్పడ్డాక పలుదఫాలుగా చర్చలకు పిలిచి విఫలం చేస్తూ వస్తుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వము భవిష్యత్తులో గత ప్రభుత్వం మాదిరిగా గాలికి కొట్టుకొని పోతుందని వారు తెలిపారు. కూటమిప్రభుత్వంఅంగన్వాడీఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నిజిల్లాల నుండి అంగన్వాడీ ఉద్యోగులు విజయవాడలో ప్రభుత్వాన్ని ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోసిఐటియునాయకులు బాల వీరయ్య, కుసులూరు రవి,విజయమ్మ,జ్యోతమ్మ, వాణి, ఫాతిమా,నరసమ్మ,బాలమ్మ,శాంతమ్మ,కాశమ్మ అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# కందుల మహేశ్వరికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

– కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి పరామర్శ



మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ : వైఎస్సార్ కడప జిల్లాలోని ప్రముఖ విద్యాసంస్థ (కేఎస్ఆర్ఎం) కళాశాలల అధినేత కందుల రాజమోహన్ రెడ్డి సతీమణి కందుల మహేశ్వరి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి,ఏపీ కిసాన్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణా రెడ్డి తదితరులు ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇందులో భాగంగా కందుల రాజమోహన్ రెడ్డిని మరియు వారి కుటుంబ సభ్యులను నేతలు కలిసి పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా సింగం రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి కందుల కుటుంబం చేస్తున్న విశేష కృషిని,ఆ ప్రయాణంలో కుటుంబానికి మహేశ్వరి అందించిన అండ దండలను ప్రశంసించారు.మహేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.విషయం తెలుసుకున్న ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిళా రెడ్డి కందుల కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారని,కష్టకాలంలో వారికి అండగా నిలవాలని సూచించారన్నారు.

# ప్రారంభమైన సీనియర్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీనియర్ ఇంటర్ మీడియట్ పరీక్షలు మంగళవారం ప్రొద్దుటూరు పట్టణంలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షల కోసం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల, శ్రీ విద్యా జూనియర్ కళాశాల, విజ్ఞాన్ జూనియర్ కళాశాల, శ్రీదీప్తి జూనియర్ కళాశాల, అభ్యాస్ జూనియర్‌కళాశాల,శ్రీగీతం మహిళా జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాల లను సెంటర్లను ఏర్పాటు చేశారు. కాగా ఈ పరీక్షలు మార్చి 18వ తేది వరకు పరీక్షలు జరగనున్నాయి. మొదటి రోజు తెలుగు, సంస్కృతం, ఉర్దూ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను పురస్కరించు కుని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేశారు.

# నేడు వైఎస్సార్సీపీ పట్టణ,వార్డు కమిటీల ఎంపిక

మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్,పట్టణ అధ్యక్షులు చిన్నికృష్ణ వెల్లడి





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు అనగా బుధవారం ఉదయం 10 గంటలకు వైసీపీ వార్డు కమిటీలను నగర పంచాయతీ పార్టీ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందని మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు చిన్నికృష్ణలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ బెంగళూరు రోడ్డులోనిఫాంహౌస్ నందుఈఎంపికలుజరుగుతాయని,పార్టీని సంస్థాగతంగా బలోపేతంచేయడానికే వార్డు కమిటీలను ఎంపిక చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి నగర పంచాయతీకి పరిధిలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.



## భక్తిశ్రద్ధలతో జమ్ములా పరమేశ్వరి తిరుణాల



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జమ్ములా పరమేశ్వరి తిరుణాల. దొరసానిపల్లె బేడ జంగం కాలనీలో ఉండే జమ్ములా పరమేశ్వరి తిరుణాలను దేవస్థాన కమిటీ సభ్యులు మంగళవారం నిర్వహించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ తిరుణాలకు జంగం కులస్తులు వందలాదిగా తరలివచ్చి జమ్ములా పరమేశ్వరి నీ దర్శించుకుని హారతులు పొందారు. ఆనవాయితీగా జంతు బలులను అర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. టిడిపి మాజీ ఇంచార్జ్ ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఈ పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, మండలాధ్యక్షుడు మురళి రెడ్డి , మేడం సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా జంగం కులస్తులు రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జమ్ములా పరమేశ్వరి తిరుణాలను నిర్వహించడం సంతోషంగా ఉందని. బేడ జంగం కులస్తులకు ఎటువంటి కుల ధ్రువీకరణ పత్రం లేదని వారి పిల్లల చదువు యందు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్సీ, ఎస్టీలలో చేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి జమ్ముల పరమేశ్వరి దేవస్థానం కమిటీ నిర్వహించిన ఈ తిరుణాలలో జంగం కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిడి రైతులకు ఈ దఫా నైనా ఊరట లభించేనా?



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలో మామిడి రైతులకు ఈ దఫా నైనా ఊరట లభించేనా అని రైతులు ఆందోళనలకు గురౌతున్నారు. గత రెండు సంవత్సరాలుగా మామిడి రైతులు ధరలు లేక ఇబ్బందులు పాలైన విషయం తెలిసిందే. నియోజకవర్గంలో రైతులు వివిధ రకాల మందులు మామిడి తోటలకు కొట్టిన ఖర్చులు పెరుగుతున్నాయని, మామిడి కాయలకు గిట్టుబాటు ధర లేక పోతే ఇబ్బందులకు గురి కావల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ముందురోజులలో మామిడి కాయలకు ధరలు లేక పోతే మామిడి రైతుల కుటుంబాలకు తీవ్ర నష్టాలు కలిగే అవకాశాలు చాలా ఉన్నాయని రైతులు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ దఫా ధరలు లేక పోతే రైతులు వడ్డీలు పెరిగి ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని కొంతమంది ఆరోపిస్తున్నారు. ధరలు లేని పక్షంలో ప్రభుత్వం ఆదుకొంటుందా అని సందిగ్ధత నెలకొందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## వేడినీరు మీదపడి చిన్నారికి తీవ్రగాయాలు

### - మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలింపు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: వేడినీరు మీద పడి చిన్నారికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. మండలంలోని బయప్పగారిపల్లి పంచాయతీ,సుబ్బిరెడ్డి గారి పల్లెకి చెందిన అనిరుధ్ (5)పై ప్రమాదవశాత్తు వేడి నీళ్లు పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు బి.కొత్తకోట 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే బాలుడుని ఏఎంటి అబద్,పైలట్ రాజులు మెరుగైన చికిత్స కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు..

### - మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2006 కేంద్ర ప్రభుత్వం చట్టం ద్వారా ప్రారంభించడం జరిగిందని వంద రోజులు కూలీలకు పని కల్పించాలని, పని లేక వలసలు పోకుండా ఉండే దానికోసం అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి లు ప్రారంభించడం జరిగిందని, ఆ సమయంలో నాగార్జున రెడ్డి మండల అధ్యక్షునిగా ఉన్నప్పుడు ఆయనకు “ఉపాధి హామీ కిట్”అందజేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 2025 డిసెంబర్ నెలలో “ వికాసిత్ భారత్ జి రామ్ జి” గా పేరు మార్చి 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నట్లు చెప్పడం జరిగిందన్నారు. గతంలో ఎన్. ఆర్. జి ఎస్. పథకములో కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులతో ప్రారంభించారని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం అని చట్టం తీసుకురావడం జరిగింది అన్నారు. దీనివలన రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, దీనివలన ఆంధ్రప్రదేశ్ అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు. దీనివల్ల ఉపాధి కూలీలు నష్టపోతారని,మళ్లీ కూలీలకు వలసలు తప్పన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే బాగుంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులకు రిక్రూట్ మెంట్ లేదని, ఉన్నవాళ్లతో పనులు జరపడం కష్టతరంగా మారిందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ కు 9500 నుండి 12,500 వరకు కూలీల పనిని బట్టి జీతం ఇవ్వడం జరుగుచున్నది. రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకం పూర్తిగా కనుమరుగవు తుందని పేర్కొన్నారు. ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాల వారు ఎన్నడూ పనికి పోనీ వారు కూడా ఉపాధి హామీ పనికి వెళ్లేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# భర్త మరణం వార్త విన్న భార్య మృతి..

### - మరణంలోనూ వీడని బంధం - శోకసముద్రంలో భాకివాని పల్లె



కలకడ మేజర్ న్యూస్: తోడు నీడ ఉంటానని పెళ్లిలో అగ్నిసాక్షిగా ప్రమాణం చేసిన భార్యాభర్తలు ఇరువురు దాదాపు 60 సంవత్సరాలు కలిసి ఉండి. ఎవ్వరు అనారోగ్యానికి గురైన మరొకరు తోడు నీడగా ఉంటూ ఆరోగ్యంగా జీవించారు. ఆ దంపతులు ఇద్దరు చివరికి 80 సంవత్సరాలు వయసులో కూడా భర్తకు కొద్దిపాటి అనారోగ్యం గురైన తట్టుకోలేని భార్య భర్త ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చేవరకు అన్నం కూడా ముట్టుకోకుండా నిరీక్షించింది. భర్త ఇంటికి చేరుకున్నాక తనివి తీరా సేవలు చేసింది అయినా ఆరోగ్యం సహకరించన భర్త మృతి చెందగా కేవలం రెండు గంటలు కూడా గడవకానే భార్య కూడా కన్ను మూసిన సంఘటన అన్నమయ్య జిల్లా కలకడ మండలం బాలయ్య గారి పల్లి పంచాయతీ బాకీవాని పల్లెలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి బాకివాని పల్లెకు చెందిన ఆవులు కుంట నాగులు 80 వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ భార్య కుమారుడు కుమార్తె కోడలు మనవరాళ్లతో గ్రామంలోని అతని భార్య నారాయణమ్మ 75 తో కలిసి జీవించేవాడు వృద్ధులైన రోజువారి కష్టార్జితంతో ముందుకు సాగేవారు నాగులు కాలీకి రక్త సరఫరా సక్రమంగా కావడం లేదని వారం క్రితం తిరుపతి రుయ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. కాలికి ఆపరేషన్ చేయించిన నాగులు శరీరం చికిత్సకు సహకరించడం లేదని వైద్యులు తెలపడంతో మంగళవారం తెల్లవారుజామున ఇంటికి చేరుకున్నారు మంగళవారం ఉదయం 9:40 గంటలకు నాగులు మృతి చెందారు. భర్త మృతిని తట్టుకోలేని భార్య ఆకస్మిక పరిస్థితిలోకి చేరుకోవడంతో బంధువులు కుమారుడు గంగాధర్ కలిసి తండ్రి మృతదేహం ఇంటి ముందు పెట్టుకుని తల్లి చికిత్స చేయించడానికి 108 లో కలికిరి మండలం మహాలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం నారాయణమ్మను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేయడంతో పీలేరు తరలించగా చికిత్స పూర్తి కాకముందే కేవలం భర్త నాగులు మృతి చెందిన రెండు గంటల్లో ఉదయం 11 గంటల 40 నిమిషాలకే భార్య నారాయణమ్మ కూడా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు ఇద్దరు మృతి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు అనంతరం అంత్యక్రియలు కూడా నేడు వారి స్వగ్రామంలో నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

### - అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ నిశాంత్ కుమార్ వెల్లడి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : 2026-27 సంవత్సరానికిగాను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ నిశాంత్ కుమార్ చే అక్రిడిటేషన్ కార్డులను డిఎంఎసి కమిటీ సభ్యులకు మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మొదటి సమావేశంలో ఆమోదం పొందిన 267 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడం జరిగింది. అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న మిగిలిన పాత్రికేయులకు కూడా వారి అర్హత మేరకు తదుపరి సమావేశంలో మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.





# సేనాని ఆశయ సాధన కోసం సైనికుల్లా పని చేద్దాం..

## సభ్యత్వ నమోదులో పులివెందులపై స్పెషల్ ఫోకస్

కడప టౌన్, మేజర్ న్యూస్: సేనాని ఆశయాల సాధన కోసం సైనికుల్లా పనిచేద్దామని జనసేన ఉద్యమి కార్యక్రమ కడప పార్లమెంట్ సమన్వయ కర్త టీసీ వరుణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర పిలుపునిచ్చారు.. కడప నగరంలోని ఐఎంఐ హల్ లో సభ్యత్వ నమోదు సన్నాహక సభ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహా యజ్ఞంలా చేపట్టబోయే సభ్యత్వ నమోదులో పులివెందులపైనే ప్రత్యేక దృష్టి సారించబోతున్నట్లు పేర్కొన్నారు.. ఒక ఉద్యమంలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి ఒక ఉద్యమంలా పవన్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గతంలో కన్నా మూడింతలు ఎక్కువగా సభ్యత్వాలు చెయ్యడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.. 15రోజుల పాటు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు వివరించారు.. ప్రతీ నియోజకవర్గంలో పర్యటించి నమోదు కార్యక్రమం యజ్ఞంలా చేస్తామన్నారు.. తిరుమల తొలి గడపలో అధ్యక్షుడి ఆకాంక్షలకు అనుగుణంగా సభ్యత్వ నమోదు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు.. గతంలో 12.5లక్షల సభ్యత్వం ఉన్న జనసేన పార్టీ రాబోవు రోజుల్లో బలమైన శక్తిగా ఎదగడం ఖాయమని జోష్యం చెప్పారు.. సన్మానాలు సత్కారాలు వద్దని సభ్యత్వ నమోదే ముద్దు అన్న లక్ష్యంతో పని చెయ్యాలని కోరారు.. కష్టపడే జనసైనికులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.. జనసేనలో సభ్యత్వం ఒక కుటుంబ సభ్యుడితో సమానమని పేర్కొన్నారు.. సేనాని కష్టంలో మనం భాగస్వామ్యం కావడం ఒక అదృష్టంగా భావించి సభ్యత్వ నమోదు అత్యధిక స్థాయిలో చేసేలా చూడాలని సూచించారు.. ఏ రాజకీయ పార్టీ కూడా జనసేనానిలా ఆలోచించే పరిస్థితి లేదన్నారు. కడప జిల్లాలో నాలుగు రోజుల పాటు పర్యటించి ప్రతీ ఒక్కరిని కలుపుకొని పోతూ ముందుకు సాగబోతున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు రంజిత్ కుమార్ కడప నియోజకవర్గ నేతలు సుంకర శ్రీనివాస్, జీవి రమణ, తుంగా రమణయ్య, మురళి, లక్ష్మీ భరత్, నవీన్ కుమార్, ఆకుల గోపి, హరీష్, వేణుగోపాల్ రెడ్డి, నాగార్జున, గౌస్ లాజంన, ఈశ్వర్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జీలు, పలువురు డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు